చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఈ సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమే
సీఎం చంద్రబాబు ట్వీట్
5

తెలంగాణతో జలజగడాలొద్దు!
సీఎం చంద్రబాబు నాయుడు
3

## రాయలసీమకు నీళ్లిచ్చా..

# ఈ సంతృప్తి మరువలేనిది



రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి నా జీవితంలో ఎప్పటికీ మరువలేను. చరిత్రలోనే ఇదొక శుభదినం. సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు వేసినట్టే. సీమ దశను మార్చేది నీళ్లే. నాలుగుసార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి, పెరిగాను. సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తిచేసి పంప్‌లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా. ఇదీ... సీమపై మా కమిట్‌మెంట్.

– మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు జలాల విడుదల చేసిన సందర్భంలో సీఎం చంద్రబాబు.

- సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని
- నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని
- సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్... ఆచరణ నాది
- గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా వెచ్చించిందా?
- సంక్షేమాన్ని గొప్పగా చెప్పడం లేదు.. బాధ్యతగా స్వీకరిస్తున్నా
- రాయలసీమంటే వాళ్లది ఓట్ల రాజకీయం.. నాది అభివృద్ధి సంకల్పం.
- తెలుగు రాష్ట్రాల మధ్య జల ఘర్షణలొద్దు.. ఇచ్చిపుచ్చుకుందాం
- సాగునీటి వినియోగదారుల సమావేశంలో సీఎం చంద్రబాబు ఉవాచ
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు జలాల విడుదల
- ఆనందోత్సాహాల మధ్య జలహారతినిచ్చిన సీఎం చంద్రబాబు
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తి
- సాధించిన మంత్రులు, అధికారులకు అభినందనలు

2





## పెట్టుబడుల వరద

- రూ.39,473 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 22 ప్రాజెక్టులకు క్లియరెన్స్..
- 30,899 మందికి ఉద్యోగావకాశాలు
- 8 ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం
- మొత్తం రూ.5,74,238 కోట్ల పెట్టుబడులకు అంగీకారం
- వీటిద్వారా దాదాపు 5 లక్షలమందికి ఉద్యోగావకాశాలు
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకోసిస్టం ఏర్పాటుకు ఆదేశం

5

### సీఎం చంద్రబాబు ఆదేశం.. మంత్రి లోకేష్ కార్యాచరణ

- ఆరు నెలల్లో అద్భుతం
- రూపురేఖలు మారిన బాపట్ల మున్సిపల్ హైస్కూల్
- యుద్ధప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన

- వివరాలు 6 లో..

### బనకచర్లపై జగన్ మాటలు సీమకు ద్రోహమే

- ఎవరి హయాంలో రాయలసీమ అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా
- ఆర్థికమంత్రి పయ్యావుల సవాల్

- వివరాలు 8 లో..



## నేనున్నా.. అండగా ఉంటా!

- రాయలసీమలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి నారా లోకేష్ భరోసా
- బోయ నరసింహులు సహా ముగ్గురు కుటుంబ సభ్యులను కిరాతకంగా హత్యచేసిన ప్రత్యర్థులు
- ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన కుటుంబం
- కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- అన్ని విధాల తోడుగా ఉంటానని హామీ

3




## రాయలసీమకు నీళ్లిచ్చా..

# ఈ సంతృప్తి మరువలేనిది

- సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని
- నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని
- సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్... ఆచరణ నాది
- గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా వెచ్చించిందా?
- సంక్షేమాన్ని గొప్పగా చెప్పడం లేదు.. బాధ్యతగా స్వీకరిస్తున్నా
- రాయలసీమంటే వాళ్లది ఓట్ల రాజకీయం.. నాది అభివృద్ధి సంకల్పం.
- తెలుగు రాష్ట్రాల మధ్య జల ఘర్షణలొద్దు.. ఇచ్చిపుచ్చుకుందాం
- సాగునీటి వినియోగదారుల సమావేశంలో సీఎం చంద్రబాబు ఉవాచ
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు జలాల విడుదల
- ఆనందోత్సాహాల మధ్య జలహారతినిచ్చిన సీఎం చంద్రబాబు
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తి
- సాధించిన మంత్రులు, అధికారులకు అభినందనలు

నందికొట్కూరు (చైతన్య రథం): రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మరవలేనిదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినంగా అభివర్ణించారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్‌నుంచి గురువారం జలాలను విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారుల తో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి మాట్లాడారు.

### సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని

సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి భావోద్వేగంగా అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. 'నాలుగుసార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి, పెరిగాను. సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరు శెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరవువల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే.. వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని.. ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం' అని సీఎం గుర్తు చేసుకున్నారు.

### సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్

ఎన్టీఆర్ కరవు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం పునరుద్ఘాటించారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని, మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. 'ఆనాడు హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహెూన్నత నేత ఎన్టీఆర్. ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రినీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తిచేసి పంప్‌లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### ఇదీ... సీమపై మా కమిట్‌మెంట్

హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్‌మెంట్ అన్నారు. 3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీ నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీ నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.అలాగే మంత్రులు,ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధివల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరిస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం' అని సీమవాసులకు చంద్రబాబు ధైర్యాన్నిచ్చారు.

### త్వరలో హంద్రీనీవా ఫేజ్-2 పూర్తి చేస్తాం

త్వరలో హంద్రీనీవా ఫేజ్-2 పనుల పూర్తిచేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరునుంచి అనంతపురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. ఎనిమిది నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్, కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను' అని ముఖ్యమంత్రి సగర్వంగా ప్రకటించారు.

### 6 లక్షల ఎకరాలకు సాగు...
### 33 లక్షలమందికి తాగునీరు

హంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీ చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీ నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. 'ఫేజ్-1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరందుతుంది. ఫేజ్-2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు... మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి... ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 33 లక్షలమందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది' అని సీఎం స్పష్టం చేశారు.

### ఒక్క ఛాన్సిస్తే.. బాదుడు, నరుకుడే

ఒక నేత ఒక్క ఛాన్స్ అన్నందుకు ప్రజలు అందరూ ఏమారారని, ఒక్కఛాన్స్ ఇస్తే బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడు అన్నాడని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 'రాజకీయాల్లో కొన్ని విలువలుంటాయి. నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నేను ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒక ప్రాజెక్టు కట్టాలి, ఇండస్ట్రీ తేవాలి, రోడ్డు వేయాలి, యువతకు ఉద్యోగాలివ్వాలి,జీవన ప్రమాణాలు పెంచాలని ఆలోచించాను. 2014- 19 మధ్య సీమ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చుపెట్టాం. కొందరు సీమ గురించి మాట్లాడతారు. కుల, మతాలను రెచ్చగొడతారు. గత ఐదేళ్లలో కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు.

- (మిగతా వివరాలు 3లో)



## రాయలసీమకు నీళ్లిచ్చా..

# ఈ సంతృప్తి మరువలేనిది

(2వ పేజీ తరువాయి)

ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

**ప్రాజెక్టులు నింపడమంటే సినిమా సెట్టింగ్ కాదు!**

'2018లో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లేందుకు టెండర్లు పిలిచానని, ఇంతలో ప్రభుత్వం మారి టెండర్లు రద్దు చేసిందని సీఎం గుర్తు చేశారు. '3,800 క్యూసెక్కులు కాదు ఏకంగా 10వేల క్యూసెక్కులు నీరుతీసుకెళ్తామని గొప్పలు చెప్పారు. చివరకు రూ.10 పైసలు కూడా ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదు. కుప్పంలో పెద్ద డ్రామా చేశారు. కాల్వల్లో చుక్క నీరు లేదు. సినిమా సెట్టింగ్ వేశారు. షూటింగ్ మొదలెట్టారు. నీరు వచ్చినట్టు ట్రాక్టర్లు తెచ్చారు. వాళ్లు వెళ్లిపోగానే నీరు ఆగి పోయింది. ఈ డ్రామాలు మనకు అవసరం లేదు' అని సీఎం గత ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు.

**ఈ ఏడాది కుప్పానికి - వచ్చే ఏడాది తిరుపతికి నీరు**

రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అయితే... వాటిని చెడగొట్టిన పాపం వైసీపీదేనని సీఎం విమర్శించారు.'హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట సహా అన్ని ప్రాజెక్టులనూ మనమే ముందుకు తీసుకెళ్తాం. నదుల అనుసంధానం నాజీవిత ఆశయం. ఈఏడాది మనకు సకాలంలో వానలు పడలేదు. దీనివల్ల ఇబ్బందులు వచ్చాయి. కర్ణాటక, మహారాష్ట్రలో పడిన వానలతో జూలైలోనే శ్రీశైలానికి నీరు వచ్చింది. కాల్వలకు నీరు వదిలాం.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు రాదు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి, కృష్ణాడెల్టాకు నీరిచ్చాం. 120 టీఎంసీ నీరు సీమకు వదిలాం. సీమలో ఉండే అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈసారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరుంది. రాబోయే రోజుల్లో సీమను రతనాల సీమగా మారు స్తామనే ధైర్యమొచ్చింది. శ్రీశైలం నుంచి ఒక కాల్వ ఎస్ఆర్‌బీసీ, ఇంకో కాల్వ ముచ్చుమర్రి, మరో కాల్వ మల్యాల హంద్రీనీవా వస్తుంది. ఎస్ఆర్‌బీసీ నుంచి వచ్చేది నేరుగా బనకచర్ల వెళ్లి అక్కడి నుంచి తెలుగుగంగ ద్వారా సోమశిల, కండలేరుకు వెళ్తుంది. హంద్రీనీవా ఇక్కడి నుంచి అనంతపురం కలుపుతూ కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరుకి నీరిచ్చి నేరుగా చిత్తూరు గొల్లపల్లి, శ్రీనివాసపురం వరకూ వెళ్తుంది. పెన్నా నదిపై పీఏబీఆర్, మిడ్‌పెన్నార్, చాగల్లు బ్యారేజ్‌కానీ, ఆ కింద పైడిపాలెం, సీబీఆర్, సర్వారాయ సాగర్ వస్తాయి. ఇంకోవైపు నేరుగా నగరి, గాలేరుపైన గండికోట, అవుకు దానిపై మైలవరం వంటి ప్రాజెక్టులు వస్తాయి. భవిష్యత్‌లో ఇక్కడి నీరు 600 కిలోమీటర్లు ప్రయాణించి తిరుపతి వెళతాయి' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**దేవుళ్లనూ అనుసంధానం.. జలహారతి**

శ్రీశైలం మల్లన్న దగ్గరనుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్షాత్తూ ఏడుకొండలవారి పాదాల చెంతకు వెళ్తాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల కష్టాలు తీర్చడమే కాదు.... ఇద్దరు దేవుళ్లను కూడా అను సంధానం చేసి జలహారతి ఇస్తున్నామని అన్నారు. 'రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు సీమకు నీరుఇస్తానంటే..ఆనాడు నాయకులు కృష్ణాకు నీరు నిలిపేసి మాకిమ్మన్నారు. బచావత్ అవార్డు ప్రకారం సీమకు నీరిచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత నన్నూ ఇబ్బందులు పెట్టారు. నాది మంచి సంకల్పం. ప్రజలకు గురించే ఆలోచిస్తాను. ఎవరెన్ని ఇబ్బందులు కలిగించినా, శాపాలు పెట్టినా, తిట్లు, బూతులు తిట్టినా మనసుకు చేరవు. క్లైమోర్ మైన్సే నన్ను ఏమీ చేయలేక పోయాయి. అంతిమంగా ప్రజలు బాగుండాలనే ఆకాంక్షిస్తా' అన్నారు.

**రాష్ట్రానికే మణిహారంగా రాయలసీమ**

రాయలసీమ రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని, రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఒక పార్టీకి సీమ అంటే రాజకీయం, రక్తం. నాకు సీమ అంటే నీళ్లు,ప్రజలభవిష్యత్తు.పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్‌పై లోకేష్ చేసిన ప్రకటనను అమలు చేస్తాం. హార్టీకల్చర్ సాగుతో తలసరి ఆదాయంలో కోనసీమను దాటేలా రాయల సీమను మార్చుతాం. సాగుకు ప్రాధాన్యమిస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఢిల్లీ పర్యటనలో కూడా ఇవే అంశాలు చర్చించాము. ఓర్వకల్లు– లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ త్వరలో మొదలు పెడతాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**సుపరిపాలనలో తొలి అడుగు వేశాం**

2024ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయమిచ్చారు. 93శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారు. చెప్పినట్టే సంక్షేమం అందిస్తున్నాం. ఒకటో తేదీన పేదలకు ఠంచనుగా పింఛను అందిస్తున్నాం. అమ్మఒడి అందరి కీ ఇస్తామని మోసం చేశారు. మేము ఎందరుంటే అందరికీ 'తల్లికి వందనం' అని చెప్పాం. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. ఎన్డీఏ రాగానే 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు కడుపునిండా తిండిపెడుతున్నాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో క్యాంటీన్లు పెడతాం. ఆగస్టు 20లోగా ప్రతి స్కూల్లో టీచర్లను నియమించే బాధ్యత నాది. సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. కేంద్రం వేయగానే రైతు భరోసా కింద రైతుల అకౌంట్లో డబ్బులేస్తాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. 9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. పిల్లలు బాగా చదువుకోవాలి. నిరుద్యోగ భృతి కూడా ఇస్తాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రాజకీయాలకు రాయలసీమను వాడుకున్నారు**

ఓట్ల రాజకీయాల కోసం కొందరు సీమను వాడుకున్నారని, కానీ టీడీపీ చిత్తశుద్ధితో సీమను అభివృద్ధి చేసిందని సీఎం స్పష్టం చేశారు. 'చరిత్రలో ఎవరూ ఇవ్వని విధంగా కేజీ మామిడి పంటకు ప్రభుత్వం తరపున రైతుకు రూ.4 ఇచ్చాం. కానీ గత మాజీ సీం అక్కడికి వెళ్లి వారి పార్టీ నేతకు చెందిన తోటనుంచి 5 ట్రాక్టర్లతో మామిడికాయలు తెచ్చి రోడ్లపై తొక్కించారు. ఇలాంటి వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అజాత శత్రువు వివేకాను హత్య చేసి సాక్షిలో నారాసుర రక్తచరిత్ర అని రాశాడు. వాళ్లు చేసిన నేరాన్ని ముఖ్యమంత్రిపైన నెట్టగలిగాడంటే సామాన్యులు అతనికి లెక్కా? కర్నూలు జిల్లా ఆస్పత్రిలో సీబీఐని అడ్డుకుని ఎలా నాటకాలు ఆడారో మీరంతా చూశారు. ఇటీవల రౌడీషీటర్ ఇంటికి పరామర్శకు వెళ్లి హడావుడి చేశారు. ఇలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నందికొట్కూరు అభివృద్ధి బాధ్యత నాది**

రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరిచ్చి కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'వేదవతి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం. గోరకల్లు మరమ్మతులకు రూ.90 కోట్లు మంజూరు చేస్తున్నాం. అలగనూరు జలాశయానికి రూ.36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తాం. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవమందలపాడు, హంద్రీనీవా సుజల స్రవంతి కెనాల్ నుంచి 19వ కిలోమీటర్‌లో ఒక లిఫ్టుపెడితే 6 వేల ఎకరాలు సుభిక్షం అవుతుందని స్థానిక రైతులు చెప్పారు. దీనికోసం రూ.60 కోట్లు విడుదల చేసి త్వరలో పనులు ప్రారంభిస్తాం. నియోజవర్గంలో ఒక మోడల్ స్కూల్, ఆస్పత్రిని నిర్మిస్తా'మని సీఎం చంద్రబాబు వరాలు కురిపించారు.

## తెలంగాణతో జలజగడాలొద్దు!

**సీఎం చంద్రబాబు నాయుడు**

నందికొట్కూరు (చైతన్య రథం):పొరుగు తెలుగు రాష్ట్రమైన తెలంగాణతో జల జగడం అవసరమే లేదని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. హంద్రీనీవా ఫేజ్–1లో భాగంగాపూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్‌నుంచి గురువారం జలాలను విడుదలచేశారు. అనంతరం జలహారతి కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశ మైన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ – "నదీ జలాల విష యంలో ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నీటి వివా దాలపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా కొన్ని నిర్ణ యాలు తీసుకున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "జలాల కోసం తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే రీతిలో వ్యవహరించాలన్నదే నా కోరిక. గోదావరి బోర్డు హైదరాబాదులో.. కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నాం. శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులుచేస్తాం. అవసరమైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పాను. నదుల అనుసంధానానికి సహకరించమని కోరాను. సముద్రంలోకి పోయే నీరు రెండురాష్ట్రాలు వాడుకుంటే సీమ, తెలంగాణలో మెట్టప్రాంతాలు బాగుంటాయి. సమైక్యాంధ్రలో తొమ్మిదిన్నరేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు విపక్షనేతగా ఉన్నాను. విభజన తర్వాత నవ్యాంధ్ర సీఎం అయ్యాను. నేను ప్రజల కోసం పనిచేస్తున్నాను. చిన్నచిన్న ఇబ్బందులకు భయ పడిపారిపోను. మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతానని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

# నేనున్నా.. అండగా ఉంటా!

- రాయలసీమలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి మంత్రి నారా లోకేష్ భరోసా
- బోయ నరసింహులు సహా ముగ్గురు కుటుంబ సభ్యులను కిరాతకంగా హత్యచేసిన ప్రత్యర్థులు
- ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన కుటుంబం
- కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- కుటుంబానికి అన్ని విధాల తోడుగా ఉంటానని హామీ

ఉండవల్లి (చైతన్యరథం): రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటా నని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలను గురువారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డి పల్లికి చెందిన దాసరి (బోయ) నరసింహులు టీడీపీలో మొదటినుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో కక్షగట్టిన ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహ నంపై వెళ్తున్న నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్యచేయడం అప్పట్లో సంచ లనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది.అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి





నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మృత్యుంజయుడికి ఆప్యాయంగా పలకరింత**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నెలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం








## హంద్రీ నీవాకు జలాలు విడుదల చేసిన చంద్రబాబు

నందికొట్కూరు (చైతన్య రథం): హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు జలాలు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. పుష్కర కాలం తర్వాత సీమకు 40 టీఎంసీ నీరు అందుబాటులోకి వచ్చింది. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్‌మెంట్, ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







# టీడీపీది పోరాట డీఎన్ఏ

ఇందిరాగాంధీ ఏకఛత్రాధిపత్యం చెలాయించింది. ఏపీలో కాంగ్రెస్ దుర్మార్గాలకు ఎదురులేదు, తిరుగు లేదు. ఎన్టీఆర్ పోరాట పటిమతో కాంగ్రెస్ మోనోపలీని బద్దలుకొట్టారు. అనంతరం వైఎస్ నాయకత్వంలోని కాంగ్రెస్ కుట్రలను, దౌర్జన్యాలను, అరాచకాలను ఓడించారు.

నక్సల్ తీవ్రవాదుల క్లైమోర్స్ సహోహింసా చర్యలను చంద్రబాబు ఎదురొడ్డి పోరాడారు. ఫ్యాక్షనిస్టుల రక్త పాతం, మతకల్లోలాలు ఎదుర్కొని శాంతి భద్రతలను కాపాడారు.

యువగళం పాదయాత్రపై దమనకాండను ఎదు రొడ్డి లోకేష్ వీరోచిత పోరాట పటిమ ప్రదర్శించారు. జగన్‌బాబా 40దొంగలముఠా కలలో కూడా రెడ్‌బుక్ ను కలవరించే స్థితి తెచ్చారు.

టీడీపీ నేతలు, కార్యకర్తలు, చివరకు పార్టీ సానుభూతిపరులు సైతం 2004-09 మధ్య వైఎస్ ప్రభుత్వ భీకర దాడులను తిప్పికొట్టారు.

2019-24 మధ్య జగన్ పాలనలో వందలాది టీడీపీ నేతలను, కార్యకర్తలను హత్యలు చేసినా, వేలాదిమందిని జైళ్లలో కుక్కి హింసించినా వీరోచితంగా పోరాడి విజయం సాధించారు.

ఢిల్లీ సుల్తానులు దక్షిణాది రాష్ట్రాలను కబళించకుండా ఎదురొడ్డి పోరాడిన కాకతీయులు, ముసునూరి రాజులు, విజయనగర సామ్రాజ్య యోధులలో నేటి టీడీపీని బలపరుస్తున్న సామాజిక వర్గాల పూర్వీకులు అగ్రపీఠాన పోరాడి విజయం సాధించారు.

టీడీపీ డీఎన్ఏలో ఆనాడూ.. ఈనాడూ పోరాట డీఎన్ఏ ఉందిగానీ, భయపడే డిఎన్ఏ లేనే లేదు.

శిశుపాలుని 99 తప్పులను శ్రీకృష్ణుడు సహించింది, భరించింది భయంతో కాదు. -పాపం పండినప్పుడు శ్రీకృష్ణుడు చేయాల్సింది చేశాడు. -అరాచకవాదుల ఆట ఇంట్రొవెల్ వరకూ సాగుతుంది. ఇంట్రొవెల్ తరువాత భల్లాలదేవుడైనా కుప్పకూలక మానరు.

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌తో సహా ప్రతి హామీనీ అమలు చేస్తున్నది. ప్రజలలో ప్రత్యేకించి పేదలలో ఈ ప్రభుత్వంపట్ల సానుకూలత పెరిగినట్టు 'సుపరి పాలనలో తొలిఅడుగు' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వ్యక్తమవుతున్నది. అభివృద్ధి విషయంలో టీడీపీకి పోటీలేదు.. సాటిలేదు.

పింఛనుదారుల్లో 80శాతం మంది 2024 ఎన్నికలలో వైకాపాకు ఓటు వేశారు. నేడు రూ.4వేల పింఛనుతో 80శాతం పైగా టీడీపీవైపు మారారు. అమ్మఒడి ప్రభావంతో వైకాపాకు మహిళలు అధికంగా ఓటువేశారు. నేడు తల్లికి వందనంతో మహిళలు, అత్యధికులు కూటమివైపు మారారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ధాన్యం కొనుగోలు, ఉచిత ఇసుక, జీతాలు సకాలంలో చెల్లింపుల వల్ల ప్రభుత్వంపట్ల సానుకూలంగానే ఉన్నారు. సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా వారి స్వయం ఉపాధికే ఖర్చు చేయడంవల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు సంతోషంగా ఉన్నారు. 16347 ఉపాధ్యాయ నియామకాలు, 6100 పోలీసు ఉద్యోగ నియామకాలు, 9.4 లక్షల పెట్టుబడుల ద్వారా 8.5 ఉద్యోగావకాశాల వల్ల యువత కూటమివైపే ఉన్నారు. రానున్న నాలుగేళ్లలో ఇది మరింత పెరుగుతుంది.

వైకాపా అబద్ధపు ప్రచారాలు, కుట్రలు ఇప్పుడు సకాలంలో ఎండగట్టబడుతున్నవి. గతంలోలాగ ఇప్పుడు కోడికత్తి, గులకరాయి, వివేకా హత్యలాంటి కుట్రలను కూటమి ప్రభుత్వం సహించే స్థితి లేదు.

కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు, ఒక్కఛాన్స్ నాటకాలకు మోసపోయి 2019-24 మధ్య తమ ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ఎలా ప్రమాదం ఏర్పడిందో ప్రజలు మర్చిపోవడానికి నేడు సిద్ధంగా లేరు. ప్రభుత్వం, కూటమి పార్టీలు కూడా కుల, మత, ప్రాంతీయ విద్వేష ప్రచారాలను సహించే స్థితి లేదు.

వ్యాపార, పారిశ్రామికవర్గాలు నేడు భయంలేకుండా స్వేచ్ఛగా వారివారి వ్యాపారాలు చేసుకోగలుగుతున్నారు. వారిపై దాడులు లేవు. ప్రభుత్వంపట్ల కులాలకు అతీతంగా సానుకూలంగానే ఉన్నారు. మరి 2029లో జగన్ బాబా 40 దొంగలు ఎలా అధికారంలోకి రాగలరు? అది మైండ్ గేమ్ మాత్రమే!

ఆ సర్వేలు ఈ సర్వేల పేరిట, ఈవీఎంల పేరిట ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రబలిపోయినట్టు జగన్ ముఠా గోరంతలను కొండంతలు చేసి నమ్మించే కృత్రిమ కథలల్లుతున్నారు. అబద్ధాలది అల్పాయుష్షు మాత్రమే!

2024 ఎన్నికల ముందు జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారానే జరిగాయి. ఆనాడు జగన్ ప్రభుత్వమే ఉన్నది. పులివెందులవున్న పశ్చిమ రాయలసీమలో కూడా ఎమ్మెల్సీ స్థానంలో టీడీపీ అభ్యర్థి బ్యాలెట్ పేపర్ల ద్వారా గెలిచారు? ఆ ఎన్నికల్లో ఈవీఎంలు లేవు కదా?

రప్పా రప్పాలకు పాల్పడ్డ వైఎస్ రాజారెడ్డి ఏమయ్యారు? అలాగే పరిటాల శ్రీరాములును రపారప్పా నరికిన మద్దెలచెరువు సూరి కుటుంబం ఏమయ్యింది.?

ప్రజాస్వామ్య పంథాలోకి మారకుండా జగన్ రప్పా రప్పాలు, అబద్ధాలు, కుట్రలు నమ్ముకుంటే వైకాపా భవిష్యత్ కనుమరుగే. జగన్ ఒక్కో అరాచక యాత్రకు కోటానుకోట్లు దోపిడీ డబ్బు ఖర్చుచేసి తోలుకొచ్చే జనం.. వాపేగాని బలుపు కాదు. సీఎం సీఎం అంటూ మాఫియాలు, సైకోలు చేసేది కాకిగోలేనని ప్రజలకు స్పష్టంగా తెలుసు. 2029తోపాటు 2034లో సైతం కూటమినే ప్రజలు గెలిపిస్తారు. స్వర్ణాంధ్రను సాకారం చేసుకుంటారు.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# పెట్టుబడుల వరద

- రూ.39,473 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 22 ప్రాజెక్టులకు క్లియరెన్స్..
- 30,899 మందికి ఉద్యోగావకాశాలు
- 8 ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం
- మొత్తం రూ.5,74,238 కోట్ల పెట్టుబడులకు అంగీకారం
- వీటిద్వారా దాదాపు 5 లక్షలమందికి ఉద్యోగావకాశాలు
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకోసిస్టం ఏర్పాటుకు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): ఏపీకి పెట్టుబడుల వరద ప్రవహిస్తోంది. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతోపాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందన్నారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్‌లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలిపింది. పరిశ్రమలు- వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకూ జరిగిన ఎనిమిది ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి సంబంధించి 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే 5,05,968 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి.

## సమీకృత ప్రణాళికతో పారిశ్రామిక ప్రాజెక్టులు

పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులులాంటి మౌలిక సదుపాయాలతోపాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములిచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు. భూములు కేటాయించిన ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలు వచ్చేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ కూడా వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్నారు. శ్రీశైలంలో దేవాలయంతోపాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువమంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఆతిథ్యరంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవలరంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంతమందికి ఉద్యోగాలను కల్పించామో వివరాలు తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## 8వ ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులు

1. ఫినామ్ పీపుల్ ప్రైవేటు లిమిటెడ్ -విశాఖలో రూ.205 కోట్లు పెట్టుబడి, 2500 ఉద్యోగాలు.
2. శ్రీజా మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ- చిత్తూరులో రూ.282 కోట్లు పెట్టుబడి, 1400 ఉద్యోగాలు.
3. రెన్యూ వ్యోమన్ పవర్ లిమిటెడ్ -కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రూ.1800 కోట్లు పెట్టుబడి, 380 ఉద్యోగాలు.
4. రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ -కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రూ.3600 కోట్ల పెట్టుబడి, 760 ఉద్యోగాలు
5. జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ -కడప జిల్లాలో రూ.2000 కోట్ల పెట్టుబడి, 1380 ఉద్యోగాలు.
6. పీవీఎస్ రామ్మోహన్ ఇండస్ట్రీస్-శ్రీకాకుళం జిల్లాలో రూ.204కోట్లు పెట్టుబడి,1000 ఉద్యోగాలు.
7. పీవీఎస్ గ్రూప్ -విజయనగరం జిల్లాలో రూ.102 కోట్ల పెట్టుబడి, 500 ఉద్యోగాలు.
8. ఆర్వీఆర్ ప్రైవేట్ లిమిటెడ్ -నంద్యాల జిల్లాలో పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టు, రూ.4708 కోట్ల పెట్టుబడి, 1200 ఉద్యోగాలు.
9. ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ -విశాఖలో రూ.328 కోట్ల పెట్టుబడి, 1100 ఉద్యోగాలు.
10. లాన్సమ్ లీజర్స్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్-విశాఖలో రూ.86కోట్ల పెట్టుబడి, 720 ఉద్యోగాలు.
11. స్టార్ టర్న్ హోటల్స్ ఎల్ఎల్పీ -తిరుపతిలో రూ.165 కోట్ల పెట్టుబడి, 280 ఉద్యోగాలు.
12. గ్రీన్ ల్యామ్ లిమిటెడ్ -తిరుపతి నాయుడుపేట సెజ్‌లో రూ.1147కోట్ల పెట్టుబడి, 1475 ఉద్యోగాలు.
13. ఎక్సెలెంట్ ఫార్మా -తిరుపతి శ్రీసిటీలో రూ.1358 కోట్ల పెట్టుబడి, 1770 ఉద్యోగాలు.
14. అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ -కర్నూలు జిల్లాలో (సోలార్ సెల్, పీవీ మాడ్యూల్ ఉత్పత్తి), రూ.6933 కోట్ల పెట్టుబడి, 2138 ఉద్యోగాలు.
15. జెఎస్ డబ్ల్యూ ఏపీ స్టీల్ ప్లాంట్ -కడప జిల్లా స్టీల్ ప్లాంట్ రూ.4500 కోట్ల పెట్టుబడి (రెండు దశల్లో), 2500 ఉద్యోగాలు.
16. రెన్యూ ఫోటో వోల్టాయిక్ ప్రైవేట్ లిమిటెడ్-అనకాపల్లి జిల్లా (ఫోటో వోల్టాయిక్ ప్లాంట్) రూ.3700 కోట్ల పెట్టుబడి, 1200 ఉద్యోగాలు.
17. లారస్ ల్యాబ్స్ -అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద రూ.5630 కోట్ల పెట్టుబడి, 6350 ఉద్యోగాలు.
18. లులూ షాపింగ్ మాల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ -విశాఖ, విజయవాడలలో రూ.1222 కోట్లు పెట్టుబడి, 1500 ఉద్యోగాలు.
19. ఏస్ ఇంటర్నేషనల్ -చిత్తూరు జిల్లా కుప్పంలో డైరీ యూనిట్ రూ.1000 కోట్ల పెట్టుబడి, 2000 ఉద్యోగాలు.
20. బ్రాండిక్స్ ఇండియా అపారెల్ సిటీ ఇండియా -అచ్యుతాపురం సెజ్‌లో ఫుట్‌వేర్, టాయ్స్ తయారికీ అనుమతి.
21. వీఎస్ఆర్ సర్కాన్ -శ్రీకాకుళం జిల్లాలో రూ.39 కోట్ల పెట్టుబడి, 246 ఉద్యోగాలు.
22. అవిశా ఫుడ్స్ అండ్ ఫ్యూయెల్స్ -కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక పార్కులో రూ.500 కోట్ల పెట్టుబడి, 500 ఉద్యోగాలు.

# ఈ సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమే

## సీఎం చంద్రబాబు ట్వీట్



అమరావతి (చైతన్య రథం): రాయలసీమ ప్రాంతానికి నీళ్లిచ్చి రైతన్నలకు మంచి చేసే కార్యక్రమంలో కలిగే సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమేనని సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు గురువారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'మనసుకు చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉంది. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ పనులు శరవేగంగా చేశాం. మొదటి ఫేజ్ పూర్తిచేసి మల్యాల పంపింగ్ స్టేషన్‌నుంచి నీటిని విడుదల చేశాం. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచడం వల్ల సీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. రికార్డుస్థాయిలో ఈ పనులు పూర్తిచేయడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో త్వరలోనే పేజ్-2 పనులు పూర్తి చేద్దాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 5 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సంపద సృష్టికి మూలమైన జలాన్ని ప్రతి ఎకరాకూ అందిచాలనే సంకల్పాన్ని అందరి దీవెనలతో సహకారంతో నేరవేరుస్తాం. రైతన్నల సాగునీటి కష్టాలు తీర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో..

# వంశీకి సుప్రీంలో చుక్కెదురు

న్యూఢిల్లీ (చైతన్యరథం): అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ ధర్మాసనం అనుమతిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుబట్టింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. ఇరు పక్షాల వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని హైకోర్టుకు సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది.

## సీఎం చంద్రబాబు ఆదేశం..

# మంత్రి లోకేష్ కార్యాచరణ

- రూపురేఖలు మారిన బాపట్ల మున్సిపల్ హైస్కూల్
- యుద్ధప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన










అమరావతి (చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలల్లోనే బాపట్ల మున్సిపల్ హైస్కూల్ రూపురేఖలు సమూలంగా మార్చేసి అద్భుతంగా తీర్చిదిద్దామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇందుకు సహకరించిన అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు. గత ఏడాది డిసెంబర్ 7న బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో మెగా పీటీఎం అత్యంత ఘనంగా నిర్వహించాం. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సీఎం చంద్రబాబు దృష్టికి పాఠశాల సమస్యలు తీసుకొచ్చారు. అదే వేదికపై నుంచి హామీ ఇచ్చిన సీఎం.. ఏడాదిలోగా అన్ని వసతులు కల్పించాలని మాకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో 24 గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్స్‌తో కూడిన మౌలిక వసతుల కల్పన యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేశాం. ఈ కృషిలో భాగమైన అందరినీ అభినందిస్తున్నాను. మేము ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. మంచి ఫలితాలు సాధించి బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పేరు నిలబెట్టాలని విద్యార్థులు, ఉపాధ్యాయులను మంత్రి లోకేష్ కోరారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

- పోలీసుశాఖకు అత్యాధునిక మౌలిక వసతులు
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- కరగ్రహారంలో శిక్షణ కేంద్రానికి భూమిపూజ



మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పన కు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని హెూంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తదితరులతో కలిసి మచిలీపట్నం మండలం, కరగ్రహారంలో జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు, కళా సంస్కృతులకు నిలయమైన కృష్ణా జిల్లాలో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 46 ఎకరాలలో ఏర్పాటవుతున్న ఈ విధమైన పోలీస్ శిక్షణా కేంద్రం రాష్ట్రంలో ఎక్కడా లేదని పేర్కొంటూ ఈ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతామ న్నారు. సైబర్ నేరాలు అరికట్టేందుకు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికా రుల వరకు ఈ కేంద్రంలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అదే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర అభ్యర్థన మేరకు ఈ ప్రాంతంలోని మెరైన్ పోలీసు స్టేషన్‌ను పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు.

### ఎక్సైజ్ శాఖకు శిక్షణ కేంద్రానికి చర్యలు

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.32 కోట్ల వ్యయంతో 46 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మచిలీపట్నం నగరానికి మణిహారమని పేర్కొన్నారు. శిక్షణ పొందేందుకు పురుషులు, మహిళలకు వేరువేరుగా ప్రత్యేక వసతులతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంటుందన్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతంలో ఎక్సైజ్‌శాఖకు కూడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వంటివి రవాణా జరపకుండా నిఘా ఉంచేందుకు మెరైన్ పోలీస్ వ్యవస్థను పటిష్టంచేయాల్సిన అవసరం ఉందని హెూం మంత్రిని కోరారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడు తూ మచిలీపట్నం నగరానికి చేరువలో నిర్మిస్తున్న పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నందుకు మంత్రి కొల్లు రవీంద్రను ఆయన అభినందించారు. రాష్ట్రంలో అత్యున్నత శిక్షణ కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ, పామర్రు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్లకుమార్ రాజా, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఇతర ప్రజా ప్రతినిధులు, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలు, వసతిగృహాల్లో

# మెరుగైన సౌకర్యాలు

- మంత్రి లోకేష్ చొరవతో బంగారు భవిష్యత్
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- కోనసీమ జిల్లా గురుకులాల్లో ఆకస్మిక తనిఖీ

కోనసీమ(చైతన్యరథం): గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆయన పర్యటించారు. రాజోలు నియోజకవర్గం శివకోడూరు, పి.గన్నవరం నియోజకవర్గం నరేంద్రపురం బాలికలు, బాలురు గురుకులాలో ఎంపీ గంటి హరీష్ మాధుర్, టీడీపీ నేత నామన రాంబాబుతో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిచెన్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థుల బంగారు భవిష్య త్‌కు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. గురుకులాలు ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం. ఐఐటీ నీట్‌లో అర్హత కోల్పోయిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకులాలు, వసతిగృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ అందజేస్తాం. ఏదైనా అనారో గ్యంతో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకం ద్వారా రూ.3లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.



# ఏపీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

- ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లకు అవార్డులు
- రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్న మంత్రి
- సీఎం చంద్రబాబు కృషితోనే దక్కాయని వెల్లడి



న్యూఢిల్లీ: ఏపీని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా మార్చాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణతోనే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మరోసారి స్వచ్ఛత అవార్డులు దక్కించుకున్నాయన్నారు. రాష్ట్రంలోని మున్సి పాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా ప్రణాళికా బద్ధంగా ముందుకెళు తున్నామన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-2025 అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజర య్యారు. రాష్ట్రపతితో పాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్, దేశంలోని వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ లోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లు వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకున్నాయి. ఆయా కార్పొరేషన్ల అధి కారులతో కలిసి మంత్రి నారాయణ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. దేశం మొత్తం మీద కేవలం 23 మున్సిపాలిటీలు మాత్రమే స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు దక్కించుకోగా వాటిలో మూడు మున్సిపాలిటీలు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయి. 10 లక్షల జనాభా దాటిన నగరాల్లో విజ యవాడ మున్సిపల్ కార్పొరేషన్, మూడు లక్షల నుంచి 10 లక్షల జనాభా కలిగిన నగరాల్లో గుంటూరు మున్సిపల్ కార్పొ రేషన్, 50 వేల నుంచి మూడు లక్షల జనాభా కలిగిన కేటగిరీ లో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లు స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు దక్కించుకున్నాయి. స్వచ్ఛ అవార్డుల్లో ఎప్పుడూ ముం దంజలో ఉండే ఇండోర్, సూరత్, నవీ ముంబయి నగరాల వరుసలో విజయవాడ, గుంటూరు, తిరుపతి కూడా వచ్చి చేరాయి. ఇక మినిస్టీరియల్ అవార్డు స్పెషల్ కేటగిరీలో సఫాయి మిత్ర సురక్షిత నగరాల్లో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక మినిస్టీరియల్ అవార్డుల్లో రాష్ట్రస్థాయిలో రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ల అవార్డు దక్కించుకుంది.

మున్సిపల్ శాఖ పనితీరుకు నిదర్శనం

ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం మున్సి పల్ శాఖ పనితీరుకు నిదర్శనమని మంత్రి నారాయణ తెలిపారు. ఇది రాష్ట్రానికి ఎంతో గర్వకార ణమన్నారు. అవార్డులు రావడానికి కారణమైన అధి కారులు,పారిశుధ్య సిబ్బందిని అభినందించారు. భవి ష్యత్తులోనూ మరిన్ని అవార్డులు దక్కించు కునేందుకు పోటీతత్వంతో కృషి చేయాలని సూచించారు.

## నేటి నుంచి స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంపులు

- ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో శ్రీకారం
- అంతరిక్ష విజ్ఞానంపై సమగ్ర అవగాహన
- ప్రారంభించనున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి
- తొలివిడత 10 జిల్లాలో కార్యక్రమం



అమరావతి(చైతన్యరథం): నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో తొలిసారిగా "వన్ డే స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్" ప్రొగ్రామ్‌ను పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు మార్గనిర్దేశకత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అను గుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై సమగ్ర అవగాహన కల్పించేం దుకు ఏపీ సైన్స్ సిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు టెక్నాలజీ రంగంలో సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలి విడతలో జూలై 18 నుంచి ఆగస్టు 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 జిల్లాల్లో నంద్యాల, సత్యసాయి, కడప, అన్నమయ్య, గుంటూరు, తూర్పుగోదావరి, కాకినాడ, కొనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలో కార్యక్రమం జరగనుంది. పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని ప్రోత్సహించడం, ఇస్రో, అంతరిక్ష మిషన్లు, ఉపగ్రహాలు, రాకెట్లు రంగంలో భారతదేశం సాధించిన విజ యాలపై అవగాహన కల్పించడం, మోడల్ ప్రదర్శనలు, మల్టీమీడియా కంటెంట్‌ల ద్వారా విద్యార్థులను ఆకర్షించడం, జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలకు అనుగుణంగా స్టెమ్(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యను ప్రోత్సహించడమే దీని లక్ష్యం. విద్యార్థులకు అంతరిక్ష శాస్త్ర ప్రపంచాన్ని ప్రయోగాత్మకంగా, ఆకర్షణీయ ప్రదర్శనల ద్వారా పరిచయం చేస్తూ పాఠశాల స్థాయి పాఠ్యాంశాలు, జాతీయ శాస్త్రీయ విద్యా లక్ష్యాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సమగ్ర శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కె.వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తున్నారు.

## మంత్రి నిమ్మలపై కేసు కొట్టివేత

- విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో నమోదైన అక్రమ కేసు
- సత్యమే గెలిచిందన్న మంత్రి రామానాయుడు




విజయవాడ(చైతన్యరథం): జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడిపై అక్రమ కేసులను ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టే సింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన నిమ్మల రామానాయుడుపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసును కొట్టి వేస్తూ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి అనిత గురువారం తీర్పు నిచ్చారు. ఈ కేసుకు సంబంధించిన వివ రాల్లోకి వెళితే... 2019 ఆగస్టులో వైసీపీ ప్రభుత్వంఅక్రమంగా అరెస్ట్‌చేసి పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఆశా వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన అప్పటి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుతో పాటు పలువురు టీడీపీ శ్రేణులపై నాడు అక్రమ కేసులు నమోదయ్యాయి. అప్పటినుంచి రామానాయుడుతో పాటు, కొందరు పార్టీ శ్రేణులు గత ఆరేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. పలు వాయిదాల అనంతరం ఈ కేసును కొట్టేస్తూ న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సత్యం, న్యాయమే గెలిచిందన్నారు. ఆనాడు పోలీసులు అన్యాయంగా కేసులు నమోదు చేశారన్నారు. తొలిసారి 2014లో, రెండోసారి 2019లో ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో తనపై ఒక్క ఎఫ్ఐఆర్, కేసు కూడా లేవని ఎన్నికల అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. మూడోసారి 2024లో మాత్రం తనపై 25 కేసులు నమోదైనట్లుగా అఫిడవిట్ దాఖలు చేయాల్సి వచ్చిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలన కక్షలు, కేసులు, వేధింపులతో సాగిందనడానికి తనపై నమోదైన 25 అక్రమ కేసులే నిదర్శనం అన్నారు. సత్యమేవ జయతే అనే సూత్రాన్ని నమ్ముకుని పనిచేస్తున్న పార్టీ తమదని, చివరకు సత్యమే గెలుస్తుందని మరోసారి రుజువైందని మంత్రి రామానాయుడు చెప్పారు.

## ఏడాదిలోనే ఎంతో చేశాం



- చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి
- జగన్ చేసిన అప్పులు తీరుస్తూనే.. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సీఎం చంద్రబాబు
- ఎన్డీయే కూటమి సుస్థిర కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

అమలాపురం (చైతన్యరథం): ఏడాది పాలనలోనే ఎంతో చేశాం, చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా అమలాపురం నియోజకవర్గం పేరూరు, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గం మెండె పులంకలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ నేత నామన రాంబాబు, కూటమి నేతలతో కలిసి మంత్రి స్వామి ఇంటింటికీ వెళ్లి ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ... ఏడాది పాలనలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షే మాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2014 -19 లో చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే 2019 ఎన్నిక ల్లో ఓడిపోయం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఈ నెలలో అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ఒక పక్క జగన్‌చేసిన అప్పులుతీరుస్తూనేరాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. అమరావతి, పోలవరం పూర్తికి సీఎంచంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. పీ 4 తో పేదరికం లేని సమాజమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ప్రభుత్వం సుస్థిర కాలం అధికారంలో ఉండాలి. పరామర్శల పేరుతో జగన్ రెడ్డి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఎక్కడ శవం దొరికితే అక్కడ రాబందులా వాలి శవ రాజకీయాలు చేస్తున్నాడు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు. ఆడబిడ్డలని అవమానపరిచినవారిని దండించ కుండావారిని వెనకేసుకురావడంలోనే జగన్ రెడ్డి మనస్తత్వం ఏంటనేది అర్థమవుతుంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రశాంతమైన కోనసీమలోకి రౌడీ సంస్కృతిని తీసుకువచ్చి అభివృద్ధిని అటకెక్కించారు. కోనసీమలో అభివృద్ధి అంతా టీడీపీ హయంలోనే జరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలే కూటమిని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయని మంత్రి డా.స్వామి ఉద్ఘాటించారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం

- అన్నదాతలు ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకోవాలి
- నా మొదటి సంతకం 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మీదే
- వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయరంగం నిర్వీర్యం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




పల్నాడు (చైతన్యరథం): రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం నడికుడిలో గురువారం జరిగిన కిసాన్ మేళా మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో వినియోగించే ఆధునిక పరికరాలతో పాటు ఆధునాతన డ్రోన్లు, సాగు యంత్రాలు, పనిముట్లను మంత్రి పరిశీలించారు. వాటి పనితీరును మంత్రికి అధికారులు వివరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టామన్నారు. ఇంధనశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజే 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తూ తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం మరో 25 వేల వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు రూ.2.40 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామన్నారు. కిసాన్ మేళా వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే రైతులు ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు వెనకడుగు వేసినా..**

అత్యధిక దిగుబడి రావటంతో నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. పొగాకు రైతుల ఇబ్బందులు సీఎం దృష్టికి తీసుకెళ్లగానే కొనుగోళ్లకు రూ.270 కోట్లు కేటాయించారని స్పష్టం చేశారు. పొగాకుతో పాటు కోకో, మామిడి రైతులను అదనపు మద్దతు ధరతో ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే పంటలను పండించే పద్ధతులు అనుసరించాలని రైతులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, పనిముట్లు కొనుగోళ్లకు సంబంధించి అందుబాటులో ఉండే సబ్సిడీ రుణాలను రైతులు వినియోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

**రైతులకు జరిగే మంచిని ఓర్వలేక జగన్ దుష్ప్రచారం...**

రైతులకు అందుతున్న ప్రయోజనకరమైన పథకాలను చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి... కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. మామిడి కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదురైతే వ్యాపారులు ఇచ్చేదానికి అదనంగా కేజీకి రూ.4 మద్దతు ధరను కూటమి ప్రకటించిందన్నారు. మామిడి పంట కొనుగోళ్లు 90 శాతం పూర్తైన తరువాత రోడ్లపైకి వచ్చి జగన్ డ్రామాలాడారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నమ్మి ఐదేళ్లు అధికారం ఇస్తే.. వ్యవస్థల్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల విష ప్రచారాన్ని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం జరుగుతుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ అరుణ్ కుమార్, అధికారులు, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## బనకచర్లపై జగన్ మాటలు సీమకు ద్రోహమే

- ఎవరి హయాంలో రాయలసీమ అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్ధమా
- ఆర్థికమంత్రి పయ్యావుల సవాల్



నంద్యాల (చైతన్యరథం): రాయలసీమ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే, ఇక్కడ అరాచకం సృష్టించాలని జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎవరి హయాంలో రాయలసీమ అభివృద్ధి జరిగిందనే విషయంలో జగన్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గురువారం నంద్యాల జిల్లా మల్యాల వద్ద హంద్రీనీవా కాల్వలకు సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సభలో మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. బనకచర్ల గురించి తప్పుగా మాట్లాడిన జగన్.. సీమ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పయ్యావుల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమ తలరాతను మార్చడానికి అన్నఎన్టీఆర్ హంద్రీనీవాకు శ్రీకారం చుట్టారని.. ఆ బాధ్యత చంద్రబాబు పూర్తి చేశారని తెలిపారు. వైసీపీ హయాంలో గంప మట్టి కూడా తీయని పరిస్థితి నుండి నేడు కాలువల్లో పూర్తిస్థాయిలో నీరు పారించే దశకు తీసుకొచ్చామన్నారు. రాయలసీమలో జగన్ పాలెగాళ్ల రాజ్యం తేవాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి అలజడులు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు రాయలసీమలో కరువు, ఫ్యాక్షన్ నిర్మూలించి.. సాగునీటితో సస్యశ్యామలం చేస్తున్నారన్నారు.

సీమ గడ్డ నుంచే జగన్‌ను ప్రశ్నిస్తున్నాను.. జగన్ రాయలసీమకు ఏం చేశాడో చెప్పాలి. హంద్రీనీవా కాలువ గట్టుమీద చర్చకు సిద్ధమా అంటూ పయ్యావుల ఛాలెంజ్ చేశారు. జగన్ నీచ భాష మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు ఎగిరిపోయే నాయకుడు కాదని.. ఎదిగిపోయే నాయకుడని స్పష్టం చేశారు. ఎవరు ఎగిరిపోతారో.. ఎవరు ఎదిగిపోతారో చరిత్ర చెబుతోందన్నారు. తల్లి చెల్లిని పక్కన పెట్టిన వాడు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు జగన్ రాష్ట్రాన్ని చెడగొడితే.. దానిని మొదటి రోజు నుంచి చక్కబెట్టే పనిలో చంద్రబాబు ఉన్నారన్నారు.

## పోలీసుల్ని బెదిరించటం తగదు

- చట్టానికి ఎవరూ అతీతులు కారు
- జగన్ వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం

విజయవాడ (చైతన్యరథం): పోలీసులను ఉద్దేశించి వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఐజీ స్థాయి అధికారులను మాఫియా డాన్లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇలాంటి వ్యాఖ్యలు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు.. అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి కానీ, ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రతీ అంశంలో పోలీసులపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. తనకు రక్షణ కల్పించకుండా కుట్రలు చేస్తున్నారని సీఎంగా పని చేసిన వ్యక్తి మాట్లాడటం సబబు కాదని విమర్శించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు.

వైసీపీ ప్రభుత్వంలో కూడా తాము చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు పెట్టామని.. అరెస్టులు చేశామన్నారు. పోలీసులను వీఆర్‌లో పెట్టడం అనేది గత ప్రభుత్వంలోనూ చేశారని మండిపడ్డారు. ఆరోపణలు వచ్చిన అధికారులపై చర్యలు సహజమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంత మంది పోలీసులను పక్కన పెట్టారో గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు పోలీసులు వాటాలు పంచుతున్నారని చెప్పడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఐజీ స్థాయి అధికారిని డాన్ అని చెప్పడం సరికాదన్నారు. పోలీసు వ్యవస్థను నడిపే డీజీపీని టార్గెట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. డీజీపీ సారథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. ఎక్కడో ఒకచోట పోలీసు శాఖలో కొన్ని లోపాలు ఉండొచ్చని, పొరబాట్లు జరిగి ఉండవచ్చన్నారు. అలా అని పోలీసులు మొత్తాన్ని కించ పరిచేలా మాట్లాడటం సరికాదని శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేశారు.

**అన్నీ చట్ట ప్రకారమే**

పోలీసులు ఎప్పుడూ ఏ ఒక్కరికో కొమ్ము కాయరని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వం ఉన్నా చట్ట ప్రకారం తాము పని చేస్తామని వెల్లడించారు. పోలీసుల వల్ల ఇబ్బంది కలిగితే న్యాయ స్థానాల ద్వారా చర్యలు తీసుకోవచ్చన్నారు. అనవసర రాజకీయాలతో పోలీసు వ్యవస్థ పరువు తీయవద్దని హితవు పలికారు. నిబంధనలు ప్రకారం జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. ఐపీస్ అధికారి సిద్ధార్థ కౌశిల్ సొంత కారణాలతో రాజీనామా చేశారని చెప్పారు. ఆ అంశాన్ని డీజీపీకి, ప్రభుత్వానికి ఆపాదించి అబద్ధాలు ప్రచారం చేశారని జగన్‌పై మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలోనూ తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నానని.. ఇప్పుడు కూడా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లు తెలిపారు. చట్టానికి ఎవరూ చుట్టం కాదు.. తప్పు చేస్తే ఎవరైనా కటకటాలు లెక్క పెట్టాల్సిందనని జనకుల శ్రీనివాసరావు స్పష్టం చేశారు.



## ప్లాస్టిక్ రహిత ప్రభుత్వ కార్యాలయాలు

- తొలుత 17 కార్పొరేషన్లలో అమలు
- ప్రజల్లో అవగాహన పెంపొందించాలి
- బంగారు కుటుంబాల దత్తతకు చర్యలు
- పీఎం ఆదర్శ గ్రామ యోజనకు 1027 గ్రామాలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాలను ప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్, స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, ఎంఎస్ఎంఈ పార్కులు, ర్యాంపు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధితశాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు దశల వారీగా తగినచర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. వచ్చే అక్టోబరు నాటికి 17 మున్సిపల్ కార్పొరేషన్లను ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్లుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీ4 కింద ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని అన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే 19.17లక్షల బంగారు కుటుంబాలను గుర్తించగా 5.20లక్షల మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. జనాభా నిర్వహణకు సంబంధించి ఇటీవల ముసాయిదా జనాభా పాలసీని తీసుకురావడం జరిగిందని ఆ ప్రకారం కేలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద 1027 గ్రామాలు ఎంపిక చేయగా ఇప్పటికే 765 గ్రామాలను గ్రామ అభివృద్ధి ప్రణాళిక(విడిపి) ఆదర్శ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. మిగతా 262 గ్రామాలను కూడా త్వరితగతిన



ప్రకటించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక, మైనార్టీ సంక్షేమ శాఖల కార్యదర్శి నాయక్, ఐటీ శాఖ కార్యదర్శి కె.భాస్కర్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఐఐసీ ఎండీఅభిషిక్త్ కిషోర్, ఐఅండ్ ఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల,ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్‌జైన్, స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ సీఈవో నరేశ్ కుమార్, ఎంఎస్ఎంఈ సీఈవో విశ్వ, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి పాల్గొన్నారు. వర్చువల్‌గా సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మందుల నాణ్యతపై నిఘా పెంచాలి

- కల్తీ ఆహార పదార్థాలపై దృష్టిసారించాలి
- ఆ విభాగాలకు హెచ్‌వోడీలను నియమించాలి
- డీసీఏ, ఐపీఎంలలో ఖాళీలు భర్తీ చేయండి
- ఏఐ, మెషీన్ లెర్నింగ్‌తో డిజిటల్ వైద్యసేవలు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): కల్తీతో కూడిన ఆహార పదార్థాలు, నాణ్యత లోపించిన మందుల సరఫరా పరిణామాల దృష్ట్యా ఈ రెండు విషయాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టే ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), కల్తీ మందుల సరఫరాను నియంత్రించే డ్రగ్స్ కం ట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) విభాగాల్లో వివిధ శ్రేణుల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని మంత్రి సూచించారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రిత్వ శాఖలోని పలు విభాగాల పనితీరును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుతో కలిసి సమీక్షించారు. కల్తీ ఆహార పదా ర్థాలు, మందుల సరఫరాకు పాల్పడే వారిలో భయాన్ని కలిగిం చేలా తరచూ తనిఖీలు చేపట్టడానికి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విషయంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపీఎం, డీసీఏ విభాగాలకు దీర్ఘకాలంగా రెగ్యులర్ విభాగాధిపతులు లేకపోవడంతో ఈ శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని తెలిపారు. డీజీపీ స్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో డీసీఏ పనిచేయాల్సి ఉన్నందున ఉన్నతా ధికారుల కొరత ఉన్న నేపథ్యంలో ఐజీపీ స్థాయి అధికారిని డైరె క్టర్ జనరల్ డీసీఏగా నియమించేందుకు తగు చర్యలు చేపట్టా లని సూచించారు. ఐపీఎంకు డైరెక్టర్ పోస్టు ఇప్పటివరకు మం జూరు కానందున ఈ విభాగానికి మంజూరై ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్ని సరెండర్ చేసి డైరెక్టర్ పోస్టును సృష్టించాలని సూచిం చారు. ప్రభుత్వ వైద్యసేవలను మరింత మెరుగుపరచడానికి వివి ధ స్థాయిల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర నియామక ప్రణాళికను రూపొందించి నియామకాలు చేపట్టాలని ఆదేశిం చారు.

### ప్రతి నియోజకవర్గంలో 100 పడకల స్పెషాలిటీ ఆసుపత్రి

రాష్ట్రంలో హైబ్రిడ్ పద్ధతిలో యూనివర్సల్ హెల్త్ ఇన్సూ రెన్స్ పథకం, పీపీపీ విధానంలో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 పడకల స్పెషా లిటీ ఆసుపత్రుల నిర్మాణాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యల ను శీఘ్రతరం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబా బు ఆశయాల మేరకు కృత్రిమ మేధ(ఏఐ), మెషీన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతికత ఆధారంగా డిజిటల్ వైద్యసేవల ను విస్తృతం చేసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించేం దుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సేకరించబడు తున్న సమాచారం నాణ్యత, విశ్వసనీయతలను క్షుణ్ణంగా మదిం పు చేసి వాటిని పెంచడానికి తగు చర్యలు చేపట్టాలని సూచించారు.

# యువత భవిష్యత్తుతో జగన్ చెలగాటం

- గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారు
- రాజకీయ మనుగడకే హత్యా రాజకీయాలు
- అధికార యావతో సైకోలుగా వైసీపీ నేతలు
- రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకే కుట్రలు
- పిల్లలను బలిపశువులు చేస్తున్నారు
- ప్రజలు, తల్లిదండ్రులు ఆలోచించాలి
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలోని యువతను జగన్‌రెడ్డి ప్రత్యక్షంగా రెచ్చ గొడుతూ హత్యారాజకీయాల వైపు ప్రోత్సహిస్తున్నారంటూ ఏపీ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మండిపడ్డారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి యువత భవిష్యత్తును కోరు కోవాలే తప్ప వారిని హత్యా రాజ కీయాల వైపు మళ్లించడం సిగ్గుచేటన్నారు. గత 20రోజులుగా జగన్‌అండ్ కో బ్యాచ్ చేస్తున్న వ్యాఖ్యలను, విషప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం శాప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సైకో జగన్‌రెడ్డి తన రాజకీయ మనుగడకోసం యువతకు గంజాయి, డ్రగ్స్ వంటివి అలవాటు చేయించి అభ ద్రతా భావానికి గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. సజ్జల రామ కృష్ణారెడ్డి సారథ్యంలోనే ఈ వ్యవహార మంతా నడుస్తుందన్నారు. జగన్‌రెడ్డిరెడ్డి ఎక్కడ పర్యటన చేసినా హడావుడి, బెదిరింపులే తప్పా అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. పల్నాడు, చిత్తూరు పర్యటనలే ఇందుకు నిదర్శనమన్నారు. యువతను అసాంఘికశక్తులుగా మార్చేం దుకు కుట్రలు చేస్తున్నారన్నారు. కొందరు వైసీపీ నేతలు పోలీసులను లేపేయమని, మేము అధికారంలోకి వస్తే తలలు తీసేస్తామని మరికొందరు, తరిమికొడతామని ఇంకొం దరు, రప్పా రప్పా అంటూ కొందరు ఇష్టాను సారంగా ప్రేలాపణలు పేలుతూ విద్వే షాలను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తా రు. మీ ఐదేళ్ల పాలనను భరించలేకే రాష్ట్ర ప్రజలు ఛీకొట్టారన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కా రం కోసం కృషిచేయాలి కానీ రెచ్చ గొడుతూ వారిని తప్పుదారి పట్టించడం సిగ్గు చేటన్నారు. దీనిపై తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు. అటువంటి పార్టీ, రాజకీయ నాయకులతో మీ పిల్లలు తిరిగితే వారి భవిష్యత్తు ఏమిటని అడి గారు. మీ బిడ్డల్ని జగన్ బలిపశువులను చేస్తున్నాడు.. అలానే చూస్తూ ఉంటే రాష్ట్రం వల్లకాడుగా మారే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు.

### కూటమి రాకతో పరిశ్రమలు, పెట్టుబడులు

రాష్ట్రంలో ఒకవైపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేం దుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కానీ జగన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడం కోసం యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిసల ను చేసి అరాచకాలు, దౌర్జన్యాలు చేయ మని ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ అండ్ కో బ్యాచ్ నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారు. ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలని, కూటమి ప్రభుత్వం లో శాంతిభద్రతలు సక్రమంగా లేవని చెప్పేందుకు జగన్ విశ్వప్రయత్నాలు చేస్తు న్నాడని ధ్వజమెత్తారు.

### అక్రమ అరెస్టులు చేయించింది మీరేగా

నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబును అరెస్ట్ చేయించారు.. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలను అక్రమంగా అరెస్టు చేయించి ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీరావు, రాధా కృష్ణ, బీఆర్ నాయుడు, వంశీలను నువ్వు ఇబ్బంది పెట్టలేదా అని ప్రశ్నించారు. మీ ఆగడా లను ప్రజలకు తెలియజేస్తున్నారనే కదా మీడియాపై అక్కసు వెళ్లగక్కా వన్నారు. కియా యాజమాన్యంపై దాడి చేయిం చింది, కాలేజ్, స్కూల్ యాజమాన్యాలను బెదిరించింది, అమర రాజా కంపెనీలను మూయించింది నువ్వు కాదా అంటూ నిలదీశారు. జగన్ నీకైమైనా మతిమరుపు జబ్బు ఉందా ఇవన్నీ మరిచిపోయావా అంటూ ధ్వజమెత్తారు. డాక్టర్ సుధాకర్ ఎవరివల్ల చనిపోయాం ప్రజలకు తెలుసు. స్పోర్ట్స్ అథారిటీ రూ.68 కోట్లతో విజయవాడ వన్‌టౌన్‌లో సీఎం చంద్రబాబు వేసిన శంకుస్థాపన రాయిని తీయించి ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంది నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్నిశాఖలను కుదేలుచేసి అభివృద్ధిని అణచివేశారని మండిపడ్డారు. యువనేత నారా లోకేష్ యువగళం పాద యాత్రను జీవో నెంబర్ 1ను తీసుకొచ్చి అడ్డుకున్న నీది నిజాయితీ పాలన అని చెప్పుకోవడానికి సిగ్గు ఉందా అని నిల దీశారు. అధికారం లేక సైకోలుగా మారిన వైసీపీ నేతలను మంచి వైద్యం ఇప్పించాలని మంత్రి సత్య కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. పేర్ని నాని నోరు హద్దులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

### మీ దురాలోచనలు సాగవు

సంక్షేమం-సంక్షోభానికి, సమర్థత-అసమర్థతకు తేడా తెలియని జగన్ ప్రెస్‌మీట్‌లో పరిపాలన కోసం మాట్లాడుతుంటే తెలుగుతల్లి కూడా తల్లడిల్లిపోతుంది. యువనేతలు అని చెప్పుకుంటున్న దేవినేని అవినాష్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పేర్ని కిట్టు అనవసరంగా నోరు పారేసు కుంటున్నారు. సవాల్ విసిరే ముందు రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టిన సంగతి గుర్తు చేసుకోవాలి. జగన్ ఎన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా ఒరిగేదేమీ లేదు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలనే మీ దురాలోచనలు పారవు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ఏపీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచడం, పెట్టుబడులు, పరిశ్రమలను తీసుకురా వడం, సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని వివరించారు. ఆడుదాం ఆంధ్రాపై విచారణ జరుగుతుందని వివరించారు.

# భూ సర్వేకు లంచం డిమాండ్



- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పల్లె, అశోక్‌బాబు

మంగళగిరి(చైతన్యరథం): తమ భూమిని సర్వేచేసి తమకు అప్పగించాలని చలానా కడితే సర్వే అధికారులు లంచం డిమాండ్ చేస్తున్నారని పల్నాడుజిల్లా రెంట చింతల మండలం పాలవాయి గ్రామానికి చెందిన కొంగర వెంకటేశ్వర్లు ఫిర్యాదుచేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో గోడు వెళ్లబోసు కున్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు అర్జీలు స్వీకరించారు.

– తమ స్థలాన్ని ఆక్రమించుకున్నారని కృష్ణా జిల్లా గన్నవరం మండలం గోప వరపుగూడెం గ్రామానికి చెందిన దుగ్గిరా ల వెంకట సుబ్బారావు ఫిర్యాదు చేశారు. సర్వే అధికారులు సక్రమంగా సర్వే చేయ కుండా తమను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పారదర్శంగా సర్వే చేసి తమ స్థలాన్ని తమకు అప్పగించాలని కోరారు.


– తన తండ్రి నుంచి తనకు వారసత్వం గా వచ్చిన భూమిని తహసీల్దారు కార్యా లయ అధికారి ఆక్రమించుకుని ఇబ్బంది పెడు తున్నాడని అనంతపురంజిల్లా కుం దేరుమండలం సోలసముద్రం గ్రామా నికి చెందిన వన్నూరప్ప వాపోయాడు.

– అనకాపల్లి జిల్లా రూరల్, మండల పోలీసుస్టేషన్‌లలో గత 20ఏళ్ల నుంచి స్వీపర్లు, స్కావెంజర్లుగా పనిచేస్తున్న తమ కు రూ.4వేలు మాత్రమే జీతంగా ఇస్తు న్నారని పలువురు ఆవేదనవ్యక్తంచేశారు. అదే పనిచేస్తున్న మరికొంత మందికి రూ.20వేల జీతం ఇస్తున్నారని, తమకు కూడా అదే జీతం ఇవ్వాలని కోరారు.

– తమ భూమిలో దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్నారని, వేసినరోడ్డు తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని పల్నాడుజిల్లా రెంటచింతలమండలం పాలువాయి గ్రామానికి చెందిన మాధవి వినతిపత్రం ఇచ్చారు.

–అనంతపురంజిల్లా జూటూరు గ్రామం లోని అభయాంజనేయస్వామి నైవేద్య నిధులను స్వాహాచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికిచెందిన పూజారి సావిత్రి ఫిర్యాదు చేశారు.

– కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తమకు పొలంలోకి వెళ్లేందుకు దారి కల్పించాలని చిత్తూరు జిల్లా యాదమరి మండలం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎన్.రఘుపతి అభ్యర్థించారు.



# చరిత్ర సృష్టించనున్న క్వాంటమ్ వ్యాలీ

- మైక్రోసాఫ్ట్‌తో మారనున్న ఏపీ ముఖచిత్రం
- విదేశాల నుంచి క్యూకడుతున్న కంపెనీలు
- చంద్రబాబు విజన్ వల్లే అది సాధ్యమైంది
- జగన్‌రెడ్డి పాలనలో నాడు..మనీ లాండరింగ్
- కంపెనీలను వెళ్లగొట్టిన చరిత్ర ఆయనది
- బయోడైవర్సిటీ చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్




మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో నాడు విదేశాలకు మనీ లాండరింగ్ జరిగింది.. నేడు కూటమి పాలనలో విదేశాల నుంచి క్వాంటమ్ కంపెనీలు క్యూ కడుతూ రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందని ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీలు అమరావతి క్వాంటమ్ వ్యాలీకి క్యూ కడుతున్నాయి..అమరావతి క్వాంటమ్ వ్యాలీ చరిత్ర సృష్టించ డం ప్రారంభించిందని తెలిపారు. ఐబీఎం, టీసీఎస్‌ల భాగస్వా మ్యంతో ప్రారంభమైన క్వాంటమ్ వ్యాలీ ప్రస్థానం మైక్రోసాఫ్ట్ రావ డంతో 100 రెట్లు పెరిగిందన్నారు. 2024 జనవరిలో కేంద్ర ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ అనేది ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని దానికి రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించింది. అయితే ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ అనే పేరు ఎక్కడా వినిపించలేదన్నారు. అందుకు కారణం జగన్‌రెడ్డి విధ్వంస పాలనే.. నేడు కూటమి పాలనలో క్వాంటమ్ కంప్యూటింగ్‌తో దేశంలోని పలు నగరాలకు పోటీగా ముందుకుసాగుతుందని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అసలు క్వాంటమ్ కంప్యూటిం గ్ వ్యాలీని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అసలు అడిగిన పాపాన పోలేదన్నారు. ఎన్నికలు అయ్యాక దేశం లో నాలుగు టెక్నాలజీ హబ్‌లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 17 సంస్థలను ప్రతిపాదనలకు ఎంపిక చేశారు. నాలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేసేందుకు ఆయా కంపెనీలు ముందుకు వస్తే అందులో మన రాష్ట్రం లేదు.. 2024 సెప్టెంబర్ 30లో కనీసం పరిగణలో కూడా లేని ఆంధ్రప్రదేశ్.. నేడు దేశంలోనే నెంబర్ 1 క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌గా ఎదిగి విదేశాలకు చెందిన పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు వస్తున్నాయి. తెలంగాణ కూడా విదేశీ కంపెనీతో కలిసి భాగస్వా మ్యం ఏర్పరుచుకుంది. ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాతే క్వాంటమ్ కంప్యూటింగ్‌లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది. అంతకుముందు దానిని ఆంధ్రలో ఎవరూ పట్టించుకోలేదు.. కనీ సం దాని గురించి ఎవరూ మాట్లాడింది కూడా లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా మొదట రీసెర్చ్ చేయాలని భావించింది. 2019 - 2024 మధ్య 100 మెట్లు వెనుక ఉంది.. కానీ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత 10 మెట్లు ముందే ఉంది.. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇక్కడికే తెచ్చి పెడితే సరిపోతుంది కదా అని సీఎం చంద్రబాబు ఐబీఎం, టీసీఎస్‌లను ఒప్పించి అండగా ఉంటాం.. ఏమి కావాలన్నా ఇస్తాం.. అమరావతిలో పెట్టండని కోరారు. చంద్రబాబు విజన్ నచ్చి మొదటి క్యాంటమ్ వ్యాలీ అమ రావతిలో పెట్టించాం. వారిని ఒప్పించి పెట్టించడం అంత సులువు కాదు. చంద్ర బాబు విజన్‌తోనే అది సాధ్యమైందన్నారు. ఐబీఎం, టీసీఎస్‌లు ముందుకు వచ్చాయి.. మైక్రోసాఫ్ట్ కూడా పర్యావరణ వ్యవస్థను సృష్టించేందుకు ముందుకు వచ్చిందని వివరించారు. హైదరాబాద్ వంటి నగరంలో ఏమి లేని ఖాళీ స్థలంలో హైటెక్ సిటీని కట్టి పర్యావరణ వ్యవస్థను సృష్టించారు.. అ తరువాత వచ్చిందే మైక్రోసాఫ్ట్. ఆ తరువాత కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పు డు హైటెక్ సిటీ వెనుక కొన్ని వేల బిల్డింగులు వచ్చాయి.. ఇప్పుడు అలాంటి పరిస్థితినే అమరావతిలో రానుందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఇంతకుముందు చేశారు.. ఇప్పుడు కూడా చేస్తారనే నమ్మకం, చంద్రబాబు విజన్‌తో ఐబీఎం, మైక్రోసాఫ్ట్ ముందుకు వచ్చాయి. ఆంధ్ర తన అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ ఐబీఎం క్వాంటమ్ సిస్టం-2ను స్థాపించనుంది. ఇది రాష్ట్ర, దేశం లోనే కాదు... అసియాలోనే మొట్టమొదటిగా 2026 జనవరి 1 అమరా వతిలో క్వాంటమ్ వ్యాలీని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఏపీకి క్వాంటమ్ వ్యాలీ అనేది కల కాదు.. అది ఒక విప్లవం.. అమరావతి క్వాంటమ్ వ్యాలీని కేంద్ర బిందువుగా మార్చేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

# సాక్షి పత్రికలో.. అసత్య కథనాలు

- పొగాకు కొనుగోళ్లపై వాస్తవాలకు విరుద్ధంగా తప్పుడు వార్తలు
- వ్యాపారులు ముఖం చాటేస్తే ప్రభుత్వం ఆదుకుంటోంది
- దేశంలో ఎక్కడాలేని విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు
- క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకోండి
- మీ కథనాలతో మాకు తీరని మనోవేదన
- జగన్‌కు, సాక్షి యాజమాన్యానికి రైతుల లేఖ

అమరావతి (చైతన్యరథం): సాక్షి పత్రికలో వస్తున్న అసత్య కథనాలు తమకు తీరని మనోవేదన కలిగిస్తున్నాయని నల్లబర్లీ పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు చేసేది లేదంటూ కంపెనీలు చేతులెత్తేసిన పరిస్థితుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకుంటుంటే.. క్షేత్రస్థాయిలో జరుగుతున్నదానికి పూర్తి భిన్నంగా సాక్షి దినపత్రికలో అభూత కల్పనలు ప్రచురిస్తున్నారని తప్పుబట్టారు. ఈ మేరకు జగన్ మోహన్‌రెడ్డికి, సాక్షి యాజమాన్యానికి (భారతీరెడ్డి), పత్రిక ఎడిటోరియల్ విభాగానికి బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలువురు పొగాకు రైతులు గురువారం బహిరంగ లేఖ రాశారు.

ఆ పత్రిక చదువుతున్న వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలందరికీ... క్షేత్ర స్థాయిలో జరుగుతున్న వాస్తవాన్ని తెలియజేసే ఉద్దేశంతో, కేవలం కమతాన్నే నమ్ముకున్న రైతులుగా ఈ లేఖ రాస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్న కర్షకులం, మేము పండించిన పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేక ఆందోళనలో మునిగిన తరుణంలో ప్రభుత్వం మా ఇబ్బందులను గుర్తించి, మా కష్టాలను తీర్చేందుకు ప్రత్యక్షంగా మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకుంటోంది. మీకు పర్చూరు నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తెలుసా? నల్లబర్లీ పొగాకు రైతులు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో మీరు ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారా? మా కష్టాన్ని పార్టీలకు సంబంధం లేకుండా మా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏ విధంగా తన నెత్తిన వేసుకున్నారో మీకు తెలుసా? నష్టపోయాం, కంపెనీలు చేతులెత్తేసాయి..దిక్కు తోచని, గత్యంతరం లేని పరిస్థితుల్లో.... ఇక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న దశలో ప్రభుత్వం స్పందించింది.

### దేశంలోనే ఎక్కడా లేని విధంగా..

మమ్మల్ని ఆదుకోవడానికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రత్యేక విధానాన్ని తీసుకువచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేయిస్తున్నారు. బర్లీ రైతులను ఆదుకునేందుకు వివిధ ప్రాంతాల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతి ఏడాది పొగాకు కొనుగోలు చేసే ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు.. ఈ ఏడాది అధిక దిగుబడులు రావటం, విదేశాల్లో డిమాండ్ తగ్గటంతో ముఖంచాటేసి కొనుగోళ్లు జరపలేదు. లక్షలాది రూపాయల పెట్టుబడులు వెచ్చించిన కర్షకులు వ్యాపారుల వైపు దీనంగా ఎదురుచూస్తున్నా... ఎలాంటి ప్రయోజనం ఒనగూరలేదు. ఇలాంటి దీనస్థితిలో ఉన్న బర్లీ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సుమారు 273 కోట్ల రూపాయలు కేటాయించింది. పర్చూరు, అద్దంకి, చిలకలూరిపేట, పత్తిపాడు నియోజకవర్గాల్లో బర్లీ పొగాకు సాగుచేసిన రైతుల కోసం ఆయా మండలాల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రాష్ట్ర ప్రభుత్వం,మార్క్‌ఫెడ్, వ్యవసాయ మార్కెట్‌కమిటీల సంయుక్తఆధ్వర్యంలో నిత్యం వేలాది పొగాకు బేళ్లను కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. దీంతో బర్లీ రైతుల మోములో కొంతమేర ఆనందం వెల్లివిరుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.

### వాస్తవాల వక్రీకరణ..

ఈ కొనుగోళ్లలో పార్టీలను వెతికి వాస్తవాలను వక్రీకరించి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న దానికి పూర్తి భిన్నంగా సాక్షి దినపత్రికలో కథనాలు రావడం బాధాకరం. నిజానికి రైతులకు కులాలు లేవు, మతాలు లేవు. ఎన్నికల సమయంలో నచ్చినపార్టీకి ఓటు వేయడం, జెండా పట్టుకుని తిరగడమే తెలుసు. కానీ సాక్షి పత్రికలో..పచ్చ రైతులు అని వచ్చిన కథనం కావచ్చు, మరో అసత్య కథనం కావచ్చు.. రైతులకు తీరని మనో వ్యధను కలిగిస్తున్నాయి. నిజానికి పచ్చరైతు, బ్లూ రైతు అనే వాళ్ళు ఎవరూ లేరు. వ్యవసాయం చేసి నష్టపోయే పరిస్థితి నుంచి మమ్మల్ని ప్రభుత్వం కాపాడింది.. గట్టెక్కించింది. అది మాత్రమే మేము చూస్తున్నాం. రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సాక్షి దినపత్రికలో నిత్యం కావాలనే దుర్బుద్ధితో మీ సంస్థకు చెందిన కొందరు వ్యక్తులు అసత్య వార్తలను ప్రచురిస్తూ అన్నదాతల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతు శ్రేయస్సు లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కేంద్రాల్లో పొగాకు కొనుగోలు చేస్తున్నా...సాక్షి పత్రికకు చెందిన విలేకరులు తప్పుడు కథనాలు వండి వారుస్తూ తప్పుదోవ పట్టించడంతోపాటు అన్నదాతలను మనోవేదనకు గురి చేస్తున్నారు. మీరు క్షేత్రస్థాయిలో బర్లీ పొగాకు రైతుల స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వ పరంగా అందుతున్న సేవలను గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.దేశంలోనే ఎన్నడూ లేని విధంగా కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి బర్లీ రైతులను ఆదుకున్నది ఒక్క ఏపీ ప్రభుత్వం మాత్రమే అనేది గుర్తుంచుకోండి. పర్చూరు నియోజకవర్గంలో సాక్షి దినపత్రికకు చెందిన విలేకరులు తరచుగా బర్లీ రైతులను అయోమయానికి గురిచేస్తూ పొగాకు సాగు చేయని వ్యక్తుల చిత్రాలతో... బాధిత రైతులుగా చూపుతూ తప్పుడు వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఇప్పటికైనా రైతన్నను ఆదుకునేందుకు, రైతుల్లో మనోధైర్యాన్ని నింపేందుకు పత్రికా పరంగా తోడ్పాటు ఇవ్వాలని, తప్పుడు రాతలను వండి వారుస్తున్న వారి మనస్సులను మార్చాలని కోరుతున్నామని ఆ లేఖలో రైతులు పేర్కొన్నారు.

## పేర్ని నానికి హైకోర్టులో ఎదురుదెబ్బ

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కృష్ణా జిల్లా పామర్రు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తొందరపాటు చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని ఆయన చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది. ఈ నెల 8న పామర్రులోని ఆరేపల్లి కల్యాణ మండపంలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో నాని మాట్లాడుతూ రప్పా.. రప్పా అంటూ వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. ఇవి టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణలను పెంచేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు చాట్ల రమేష్, ఇతర నేతలు పామర్రు సీఐ సుభాకర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యకర్తలను ఆ విధంగా ప్రేరేపించిన పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, వైసీపీ నాయకులు, కల్యాణ మండప నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించగా.. ఆయన అభ్యర్థనను న్యాయస్థానం తోసి పుచ్చింది.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**● విశాఖలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వి.ఎం.ఆర్.డి చైర్మన్ ఎం.వీ ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): దేశంలో రక్త కొరత తీవ్రంగా ఉందని ఈ నేపథ్యంలోని యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వి.ఎం.ఆర్.డి చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం సిరిపురంవిఎంఆర్డిఏ చిల్డ్రన్ థియేటర్లో నెరెడ్కో, వీఎంఆర్డీఏ సంయుక్త సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నరేడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్‌తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాధులు వ్యాపిస్తున్న ప్రస్తుత తరుణంలో రక్తదాన కేంద్రాల్లో ఏర్పడిన కొరతను తీర్చేందుకు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్, విఎంఆర్డిఏ సంయుక్తంగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, రోటరీ, రెడ్ క్రాస్, అపోలో వారి సహకారంతో మెగా వైద్య మరియు రక్తదాన శిబిరాన్ని చేపట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి ఎటువంటి సందేహం లేకుండా రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తదానం చేసిన యువత ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నరేడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్ మాట్లాడుతూ... మెగా వైద్య శిబిరంలోని రక్తదానంతో పాటు, బీపీ షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించామన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నరేడ్కో జోన్ ప్రెసిడెంట్ ఏ రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ దండమూడి పాపారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ హుస్సేన్, వై.వి చౌదరి, అడ్వైజర్ కమిటీ చైర్మన్ చోడే పట్టాభిరామ్, చీఫ్ పాట్రన్ తాళ్లూరి పూర్ణచంద్రరావు, ట్రెజరర్ కే వి వి సుబ్బారావు, పోలమాంబ ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి పోతన రెడ్డి, నరేడ్కో ఎగ్జిక్యూటివ్ సభ్యులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు. రక్తదాన శిబిరం చేసిన యువతను అభినందించి సర్టిఫికెట్లు, మెమెంటో అందజేశారు.

# సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

**●కొంతమూరు గ్రామం నందు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న పాలన కొనసాగుతుందని, రూరల్ శాసనసభ్యుల గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు రూరల్ మండలం కొంతమూరు గ్రామం నందు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరై ఇంటింటికి వెళ్లి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామం నందు ప్రజలు గోరంట్లకు ఘన స్వాగతం పలికి, సంవత్సర కాల పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తూ నీరాజనాలతో సంతృప్తిని తెలిపారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, కోలమూరు పంచాయతీ నందు కోట్లాది రూపాయలతో అనేక రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసామని, అలాగే మరికొన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధిలో కూడా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని, 4 వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు అనేక రకాల పింఛన్లు పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇస్తుందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అందించామని, అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేశారని, 2000 రూపాయలు స్కూల్స్ నందు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు వినియోగిస్తున్నారని అన్నారు.రైతులను ఆదుకునేందుకు త్వరలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు 20వేల రూపాయలు అందిస్తామని, అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, యామన నారాయణ గౌడ్, ఉండవల్లి బంగార్రాజు, తాడేపల్లి నాగరాజు, అడ్డాల శ్రీను, నున్న క్రిష్ణ, కురుకూరి కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ ఖాసిమ్, పాలడుగుల శ్రీనివాసరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం



నందిగామలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ



కృష్ణా జిల్లా చందర్లపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న శ్రేణులు



మార్కాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి



జగ్గంపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



అనపర్తిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



ఒంగోలులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దామచర్ల జనార్ధన్



పెడనలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



భీమిలిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



ఎస్ కోటలో ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పడాల భూదేవి



తోయక జగదీశ్వరీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



తిరువూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



పెద్దాపురంలో పార్టీ నేతలకు స్వాగతం పలుకుతున్న ప్రజలు



గుడివాడలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు



గుంటూరులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న గళ్ళా మాధవి, మన్నవ



గుంటూరులో పర్యటిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు



పాణ్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్న గౌరుచరిత రెడ్డి

# బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత టీడీపీదే

**●రిజర్వేషన్లు.. ఆస్తిలో హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్**

**●బీసీవర్గాల్లో రాజకీయ చైతన్యం నింపిన ఘనుడు సీఎం చంద్రబాబు**

**●బీసీలకు అన్యాయం చేసిన ఘనత జగన్దే : బీసీ చైతన్య సదస్సులో వక్తలు**



పామర్రు (చైతన్యరథం): అన్నిరంగాల్లోను వెనుకబడి ఉన్న బీసీల్లో రాజకీయ చైతన్యం రగిలించి స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడు టిడిపి అధినేత, సీఎం చంద్రబాబే అని పలువురు వక్తలు కొనియాడారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో గురువారం తోట్లవల్లూరులోని టిడిపి కార్యాలయంలో బీసీ చైతన్య సదస్సు నిర్వహించారు. సదస్సుకు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు పలువురు ప్రముఖులు, బీసీ నాయకులు గత ప్రభుత్వ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయంపై సదస్సులో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బీసీ వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, సహాయ సహకారాలను, రాజకీయ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార రాజా, వీరంకి వెంకట గురుమూర్తిలు మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని వల్లెవేశారు. బీసీలను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేశారో వివరించారు. పెదపారుపూడి మండలం ఈదురమద్దాలికి చెందిన ధాన్యం కమిషన్ వ్యాపారుడు కొండవీటి శ్రీనివాసరావును కొడాలి నాని పిఎ రైస్ మిల్లుకు పిలిచి భయభ్రాంతులకు గురిచేస్తే శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి చెందాడని, టిడిపి నాయకుడికి ఫ్లెక్సీ బ్యానర్ కట్టిన రజక సోదరుడు కనుమూరి ఈశ్వరరావుపై కొడాలి నాని అనుచరులు బీరు సీసాలతో దాడి చేసారని, గౌతు లచ్చన్న మనుమరాలు గౌతు శిరీషపై రాష్ట్ర వ్యాప్తంగా అసత్య ఆరోపణలు, ప్రేలాపణలు చేయించినప్పుడు, అమర్నాథ్ గౌడ్ ను అన్యాయంగా హత్య చేయించిన వైకాపా నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. తాజాగా గుడివాడలో జరిగిన చిన్నపాటి ఘర్షణలో ఓ బీసీ ప్రజాప్రతినిధిపై దాడి జరిగిందని, ఎన్డీఏ కూటమి నాయకులు బీసీలపై దాడులకు పాల్పడ్డారంటూ మాజీ మంత్రి కతారి ఈశ్వరకుమార్ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ వర్గాలకు చెందిన శ్రీనివాసరావు, ఈశ్వరరావు గౌతు లచ్చన్న మనుమరాలు గౌతు శిరీష, అమర్నాథ్ గౌడ్కు తీరని అన్యాయం జరిగితే నాడు నోరు విప్పని కతారి ఈశ్వరకుమార్ నేడు బీసీలపై కపటప్రేమ చూపడం కతారి ఊసరవెల్లి రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని మండిపడ్డారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, టీడీపీ అంటేనే బీసీలని, బీసీలంటేనే టీడీపీ అన్న రీతిలో దివంగత ఎన్టీఆర్, నేటి సీఎం చంద్రబాబు లు బీసీలకు భరోసాగా నిలిచారన్నారు. రాజకీయ నాయకుల పల్లకీలు మోసే వారిగా ఉంటూ వస్తున్న బీసీల్లో రాజకీయ చైతన్యం రగిలించిన స్ఫూర్తిమంతులు ఎన్టీఆర్.. చంద్రబాబు అంటూ కొనియాడారు. గత పాలకులు బీసీలను అన్నిరంగాల్లోను నిస్తేజానికి గురిచేస్తే కూటమి ప్రభుత్వం బీసీల రాజకీయ, రాజకీయేతర అభివృద్ధికి.. బంగారుబాటలు వేస్తోందన్నారు. రాజకీయ, రాజ్యాంగబద్ధ, నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తోందని, బీసీలంతా టీడీపీకి వెన్నుదన్నుగా నిలుస్తుండటంతో ఓర్వలేని మాజీ సీఎం జగన్, వైకాపా నాయకులు కుటిలరాజకీయాలకు తెరతీస్తున్నారని, వారి కుట్రలు.. కుతంత్రాలను బీసీలంతా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కుమార్ రాజా, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తిలు పిలుపునిచ్చారు.

# ఎఫ్‌సీఐకు సీఎంఆర్ 10 శాతం బ్రోకెన్ రైస్ సరఫరాకు సువర్ణ అవకాశం

**●రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు విజయవంతం**

**●'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెడదాం : మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం, కేంద్రానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ 10 శాతం బ్రోకెన్ (విరిగిన) బియ్యంతో సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సిద్ధం కావాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించడం ద్వారా పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు హర్యానా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 10 శాతం బ్రోకెన్ రైస్‌ను సేకరించేందుకు లక్ష్యాలు ఇచ్చారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రం నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ 10 శాతం బ్రోకెన్ రైస్‌ను కేంద్రానికి సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు వారి సంసిద్ధతను స్పష్టమైన ప్రతిపాదనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి బియ్యం అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైస్ మిల్లర్లకు పిలుపునిచ్చారు. సంబంధిత రైస్ మిల్లర్లు కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, సరఫరా చేయాల్సిన సీఎంఆర్ బియ్యంలో బ్రోకెన్ శాతం 10% మించకుండా చూసుకోవాలన్నారు. నిబంధనల మేరకు రైస్ మిల్లులు అవసరమైన టెస్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, ఇచ్చిన గడువులోగా సరఫరా చేయాలని ఆయన సూచించారు. నాణ్యమైన బియ్యాన్ని కేంద్రానికి సమయానికి అందించడం వల్ల రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెట్టేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండి మానవీర్ జిలానీ ఐఏఎస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటి ప్రచారం



కొవ్వూరు (చైతన్యరథం): చాగల్లు మండలం నందిగంపాడు గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు – డోర్ టు డోర్ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ఏడాది పాలనపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు తెలియజేసి... త్వరలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. కూటమితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేయండి.. ప్రజా సమస్యలను పరిష్కరించండి



గుడివాడ (చైతన్యరథం) : గుడివాడ మండల పరిధిలోని అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకుసాగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు కూటమి ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యతనిస్తూనే సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని సమావేశంలో ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం గ్రామాల వారిగా సమస్యలపై అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. సాకులు చెప్పకుండా అధికార యంత్రంగమంత సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనేదే తమ లక్ష్యం అన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, గ్రామాల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని ఉద్యోగులకు ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, తాసిల్దార్ కిరణ్ కుమార్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, వీర బసవయ్య, చీకటి శేషగిరిరావు, రేమల్లి రజనీకాంత్, గొర్రెపత్తి సుబ్బారావు, వంశీకృష్ణ, రంజిత్ కుమార్, కైలేదాసు, సొంటి నాగేశ్వరరావు, కాటూరి శివాజీ, రాధాకృష్ణ, ఇస్సాకు,తాతయ్య,పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మండల పరిధిలోని అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం

రాజమహేంద్రవరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక 49 మరియు 50 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాలరాయుడు, పరిశీలకులు బోళ్ళ ప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి తదితరులతో కలిసి ఆయా డివిజన్ల నాయకులు మరుకుర్తి రవి యాదవ్, రాచపల్లి ప్రసాద్, దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చు : చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): అర్హత ఉండి, అవకాశం కోసం ఎదురు చూస్తున్న వారంతా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం దరాఖాస్తులు చేసుకోవచ్చని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. నియోజకవర్గం మొత్తంలో ఎవరు ఇంటి స్థలాలు, కార్డులు కావాలన్నా వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలకే వెళ్లి నేరుగా దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇళ్ల స్థలాలు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి సెంటు సరిపోదని కనీసం 3 సెంట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరుగుతుందని, రానున్న రెండేళ్లలో ఇళ్ల స్థలాలు అర్హులకు విడతలవారీగా ప్రభుత్వం ఇవ్వని ఉందని దీనిలో భాగంగా ఇప్పుడు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం కొంత మందికి చొప్పున స్థలాలు ఇస్తూ వెళ్తామని వెల్లడించారు. ఈ మేరకు ఇళ్లస్థలాలు కావాల్సిన వారు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా అనేక గ్రామాలకు వెళ్తున్న క్రమంలో కొంతమంది రేషన్ కార్డులు లేని వాళ్లు కూడా ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని, గత ప్రభుత్వంలో అలా రేషన్ కార్డులు పొందలేక పోయిన వారంతా కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్న వాళ్లందరికీ కొత్త రేషన్ కార్డులు, తర్వాత కొత్త పింఛన్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): అమృతలూరు మండలం పెదపూడి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో 15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు మరియు రూ.2.50 లక్షల వ్యయంతో పెదపూడి గ్రామంలోని వివిధ ప్రదేశాలలో చేతి పంపులను నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఆయన... సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మండల తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీలో పీ-4 గేమ్ ఛేంజర్ : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి పేదరికాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్- ప్రైవేటు - పీపుల్ - పార్ట్‌నర్‌షిప్-4 ఒక గేమ్ ఛేంజర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే గళ్లా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 20వేల పేద కుటుంబాలను డివిజన్ల వారిగా ప్రభుత్వం గుర్తించిందని, ఆ కుటుంబాలను దత్తత తీసుకొనే మార్గదర్శులను గుర్తించి, వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన ఈ కార్యక్రమానికి వ్యక్తులు, సంస్థల నుంచి మంచి స్పందన వస్తోందని, పీ-4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరోపావర్టీ) నిర్మూలించడానికి సమాజంలో ఉన్నత స్థితిలో వున్న వ్యక్తులు, పేదరికంలో అట్టడుగున వున్న పేదలను దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించ బడుతుందని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.

# శరవేగంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు

## ●అధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలిస్తున్న మంత్రి నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చినకాకాని వద్ద నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించారు మంత్రి నారా లోకేష్. సుమారు రూ.140కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోని అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఎంతో కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఏది ఏమైనా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంగళగిరి నియోజకవర్గ పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే బాధలు త్వరలోనే తీరనున్నాయి.

### షేక్ నసీమాకు రూ.3 లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కు అందజేత

అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన షేక్ నసీమాకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) ముంజురైంది. బాధితురాలి భర్తకు గురువారం టీడీపీ నాయకులు చెక్కు అందజేశారు. ఎల్‌వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం సంరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఎంతో మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందించడం జరిగిందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ సీఎం సహాయనిధి ద్వారా ఆసరాగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం మైనార్టీ నాయకులు షేక్ నాగుల్ మీరా, సయ్యద్ ఖలీల్, షేక్ హుస్సేన్, షేక్ హూస్సేన్(కొత్తపేట) తదితరులు పాల్గొన్నారు.



# యార్లగడ్డ వెంకట్రావును సత్కరించిన జర్నలిస్టులు



గన్నవరం (చైతన్యరథం): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించటంతోపాటు, ఇళ్ల స్థలాలు ఇచ్చేలా క్యాబినెట్ తీర్మానానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును మచిలీపట్నంలో జర్నలిస్టులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మచిలీపట్నంలో నూతనంగా నిర్మించనున్న పోలీసు శిక్షణ కేంద్రం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం మచిలీపట్నం వచ్చిన ఎమ్మెల్యే వెంకట్రావును ఎపియుడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఆధ్యక్షులు చందమామబాబు ఆధ్వర్యంలో బందరు జర్నలిస్టు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ... రాష్ట్ర శాసనసభలో తొలిసారి జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడిన శాసనసభ్యులు మీరేనంటూ యార్లగడ్డను ప్రశంసించారు. తమ సమస్యల పట్ల స్పందించి, శాసనసభ దృష్టికి తీసుకెళ్లినందుకు యార్లగడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్లస్థలాల జీవో విడుదలకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఇళ్లస్థలాలు జీవో విషయంలో పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శాస్త్రి, కొడాలి వేణు, సద్గుణరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్.ఎ.సి.పి.ఎస్ ఇంప్లీమెంట్ చేయించాలని ఎంపీ కేశినేనికి వినతి పత్రం

విజయవాడ (చైతన్యరథం): ఏడోవ వేతన సంఘం సిఫారసులు అమలులోకి వచ్చిన జూలై 1, 2016 నుంచి మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్ (ఎమ్.ఎ.సి.పి.ఎస్)ను ఇంప్లీమెంట్ చేయించాలని ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆలిండియా స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ (సౌత్ సెంట్రల్) బైద్యనాధ్ షా ఆధ్వర్యంలో ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిశారు. మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్‌ను 2016 నుంచి కాకుండా 16-02-2018 నుంచి ఇంప్లీమెంట్ చేస్తున్నారు. ఇందువల్ల స్టేషన్ మాస్టర్స్‌కు చాలా నష్టం జరుగుతుందని, 2016 నుంచి ఇంప్లీమెంట్ చేస్తే స్టేషన్ మాస్టర్స్ తో పాటు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్‌కు చాలా ప్రయోజనంగా వుంటుందని తెలియజేశారు. వారి సమస్యపై ఎంపీ కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు టి.వి.కె.ఎమ్. చలపతి రావు, ఎమ్.సాంబిరెడ్డి, కె.వి.ఎస్.ఎస్. శాస్త్రి, ఎమ్.శేషసాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఉదయగిరి (చైతన్యరథం): గత వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాహకం వలన రాష్ట్రం 10 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు అయిందని అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ అప్పును దాటుకొని అభివృద్ధి సంక్షేమం వైపు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం వరికుంటపాడు మండల కేంద్రంలోని ఆండ్రా వారిపల్లి లోని ఆండ్రా నాగిరెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతూ దేవాదాయ శాఖ తరపున రాష్ట్రంలోని అనేక దేవాలయాలలోని అర్చకులుగా పనిచేస్తున్న వారికి 5000 నుండి 10000 రూపాయలు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడతలో 35 కోట్ల రూపాయలతో దేవాలయాలను అభివృద్ధి పరచడంతో పాటు పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టామన్నారు. నియోజకవర్గంలోని మూడు దేవాలయాలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఎన్నికల హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మొదటి నెలలో 3000 నుండి 4000 పెంచడంతోపాటు, మూడు నెలల పింఛన్ వెయ్యి రూపాయలు అదనంగా మొత్తం 7000 ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా, వృద్ధులకు వితంతువులకు, 4000, వికలాంగులకు 6000, దయాలసిస్ పేషెంట్లకు 10000, మరియు 15000 రూపాయలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, మూడు విడుదలలో అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆగస్టు 15 నుండి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నుండి మండలం మరియు ఇరిగేషన్ ఇతర శాఖల నిధులను పక్కదారి మళ్ళించారన్నారు. పంచాయతీలలో బల్బు వేసుకునేందుకు కానీ నిధులు లేవని తెలిపారు. చెరువులకు ఒక్క తట్ట మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. శ్రీ వెంగమాంబ పేరంటాలు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో కూటమి ప్రభుత్వ ఫలాలు వెలుగులు కనిపించాలి

- దర్శిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ముండ్లమూరు మండలం, వేముల గ్రామంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన ప్రజల అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఏడాది కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశించిన విధంగా సంక్షేమ, అభివృద్ధి ప్రతి ఇంటికి చేరాలని ప్రతి ఇంట్లో సంతోషం కనిపించాలన్న లక్ష్యం తెలుసుకునేందుకే మీ గడపకు ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చామని, మమ్మల్ని ఆశీర్వదించండి కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం లోటుపాట్లను తెలియజేయండని కోరారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల బాగోగులు ప్రజల అభివృద్ధి ధ్యేయంగా మనం ముందుకు వెళుతున్నాం. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో ఏడాది కాలంలో గత ఐదేళ్లు వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రభుత్వ కార్యక్రమాలను 100 కోట్ల వ్యయంతో తిరిగి చేపట్టగలిగా ముఖ్యంగా గ్రామాలలో రోడ్లు మౌలిక సదుపాయాల కల్పన తాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రతి గ్రామంలో ప్రజల సంతోషాన్ని కోరుతూ ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాల అన్న సంకల్పంతో ప్రజాసేవకులుగా మీ ముందుకు వచ్చాం. మమ్మల్ని ఆశీర్వదించండి, అభిమానించండి కూటమి ఏడాది పాలనను దీవించండి కులమతాలకతీతంగా రాగద్వేశాలకు అతీతంగా అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళదాం అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, గ్రామ సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, ఆదెమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి కాశిరెడ్డి, మండలంలోని క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధిమంతుడిలా ప్రవర్తిస్తే సరిపోతుందా...జగన్!

- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని... ఆ భయంతోనే ఈ తీరున వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని శ్రీరామపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి పాలనలో ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పదవి పోయేసరికి జగన్ పిచ్చిపట్టినట్ల మాట్లాడుతున్నారని 'సినిమాల్లో విలన్స్ నరికేయండి... ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుంది' అంటూ మండిపడ్డారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. '11 సీట్లుతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు. నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ప్రణాళికబద్ధంగా డివిజన్ల అభివృద్ధి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గములో ప్రతి డివిజన్‌ను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 28వ డివిజన్ నల్లకుంట 12వ లైన్ నుండి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యకులు ఏపీ యాదవ్ డివిజన్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఘన స్వాగతం పలికారు. అనంతరం డివిజన్‌లోని ప్రజలను కలిసి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అభిప్రాయాలు తెలుసుకొని,ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆరాతీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... 2024 ఎన్నికల ముందు వరకు 28వ డివిజన్ లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వీటన్నిటి గురించి, అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని,హౌసింగ్ బోర్డు కాలనీలో పార్కు గతంలో పిచ్చి మొక్కలు పెరిగి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, దీనిని వెంటనే గుర్తించి, ప్రహరీ గోడ ఏర్పాటు చేయటం అలాగే పార్క్ లోపల శుభ్రం చేయించి, పిల్లల కోసం ప్లే ఏరియాను ఏర్పాటు చేసి, పార్కును ఆహ్లాదకరంగా తయారు చేసి అభివృద్ధి చేశామన్నారు. అలాగే రూ.2.50 కోట్లతో సీతమ్మ కాలనీ, సంతోష్ నగర్,వెంకట రమణ కాలనీ, హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు నిర్మించామని, ఎన్జీఓ కాలనీ జీరో లైన్ నుండి 7వ లైన్ వరకు రోడ్లు అధ్వానంగా ఉండేవి, వాటిని నిర్మించామని, 8 కల్వర్టు నిర్మించామని, శానిటేషన్ అధ్వానంగా ఉండేది. అది మెరుగయ్యేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, పరిశీలకులు సింహాద్రి కనకాచారి, మదమంచి శ్రీనివాస్, నల్లూరి శ్రీను, చల్లా నాంచరయ్య, మేడిశెట్టి వంశీకృష్ణ,చిట్లా ఆదినారాయణ, రెబ్బా రోషయ్య, కప్పల రామకృష్ణ, దొంతా ప్రశాంత్, రఘు మాస్టర్, ప్రసాద్,రాజారావు,మస్తాన్ వలి, పవన్, యాసిన్, భాను, మదమంచి శ్రీను, చలమయ్య, సాంబశివరావు, సాంబగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కావలి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు

- కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డుల లోని 121వ బూత్‌లో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు.

# అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వ పాలన

- సూపర్ సిక్స్‌లో 80 శాతం హామీలు అమలు చేశాం
- ప్రజలతో మమేకం కండి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించండి
- ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ప్రజలతో పార్టీకి అనుబంధం పెరుగుతుంది
- తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యానించారు. "సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని 13, 18 వార్డులలో పర్యటించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆమె ఇంటింటికెళ్లి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులుతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. విద్యాశాఖామంత్రి లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణలు కారణంగా ఇప్పుడు క్లాస్‌కు ఒక టీచర్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలంలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్ళి చంద్రబాబు పరిపాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను మనం ప్రజలకి తెలియ చేయాలని కోరారు. ఐదేళ్లుగా అస్తవ్యస్తం అయిన పరిపాలనను చంద్రబాబునాయుడు గాడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకా 3 వేలున్న వృద్ధాప్య పెన్షన్ 4 వేలు, మానవతా దృక్పధంతో దివ్యాంగుల పెన్షన్ రెట్టింపు చేసి 6 వేలుకు పెంపు, మహిళకు ఉచితంగా 3 సిలెండర్లు, ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లి కివందనం లాంటి సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# కదిరిలో 9వ రోజు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

కదిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని కదిరి మున్సిపల్ 33వ వార్డు మూర్తిపల్లి, ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏడాదిలో మేము చేసిన అభివృద్ధి గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది



రాప్తాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ అభిమానాన్ని చూపారు. సంక్షేమ పథకాల విషయంలో అంతటా సంతృప్తి కనిపించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. బీసీ కాలనీలో 20లక్షలతో 4సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యాలు వంటి వాటి గురించి ప్రస్తావించారు. ఇటీవల నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలపై గ్రామస్థులు సంతోషంగా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో 1కోటి నిధులతో సిసి రోడ్లు, మెట్లు, రైలింగ్, గ్రానైట్ వేసిన విషయాన్ని స్థానికంగా గ్రామ పెద్దలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేవలం గంగంపల్లిని మాత్రమే కాకుండా నసనకోట పంచాయతీని నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో 15ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి మొక్కను సంరక్షించుకోవాలన్నారు.

# రాయుడి హత్య ఘటనతో ఎలాంటి సంబంధం లేదు



తిరుమల (చైతన్యరథం): రాయుడి హత్య విషయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుని సన్నిధిలో నిజం చెప్తున్నానని.. రాయుడు హత్య, వినుత విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. రాజకీయ కోణంలో తనపై వైకాపా తీవ్ర అభాండాలు వేస్తోందని తెలిపారు. దేవుడు, కుటుంబం సాక్షిగా రాయుడు హత్య విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఇటీవల చెన్నైలో మృతి చెందాడు. శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జి కోట వినుత వద్ద అతను డ్రైవర్గా పనిచేసేవాడు. శ్రీనివాసులుది హత్యేనని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విచారణ కోసం చెన్నై పోలీసులు ఇటీవల శ్రీకాళహస్తికి వచ్చారు. ఈ కేసులో వినుతపై ఆరోపణలు రావడంతో పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేసినట్టు జనసేన ప్రకటించింది.

# వైసీపీ నేతలపై బుద్దా వెంకన్న ఫైర్



విజయవాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబుపై అసభ్యకరంగా మాట్లాడిన వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపడ్డారు. 76 ఏళ్ల ముసలోడివి నువ్వు.. ఎంతకాలం బతుకుతావ్?' అని ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై ధ్వజమెత్తారు. చంద్రబాబుకు 76 ఏళ్ల వయసా?, ఎన్నాళ్లు ఉంటాడో చెప్పలేమా.. ఇలాంటి మాటలేనా మాట్లాడేది అని ఫైర్ అయ్యారు. తాను సీఎం చంద్రబాబును మొన్న ఢిల్లీలో చూశానని, 26 ఏళ్ల కుర్రాడిలా పరుగెత్తుతూ రాష్ట్రానికి కావాల్సిన నిధుల కోసం కేంద్ర మంత్రులను చకచకా కలుస్తారన్నారు. గతంలో వైఎస్ జగన్ దొంగచాటున ఢిల్లీ వెళ్లే వారని, 16 మందిలో ఆరుగురిని కలిసేవారని, మీడియాకు ఎలాంటి సమాచారం ఇచ్చేవారు కాదు, రాష్ట్రం గురించి ఏ రోజున ఢిల్లీలో మాట్లాడిన పాపాన పోలేదన్నారు. 'కృష్ణా జిల్లాలో ఉన్న సైకోలు పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ, జోగి రమేష్‌తో వైఎస్ జగన్ మాట్లాడిస్తున్నాడు. సీఎం చంద్రబాబు కృషి వల్ల ఏపీకి అనేక మంది పెట్టుబడి దారులు వస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం చాలా మంది ప్రభుత్వంపై నమ్మకంతో వచ్చారు. ఈ పరిస్థితుల్లో వంశీ నివాసంలో వారంతా కలిసి రాష్ట్రంలో అల్లర్లు చేసేందుకు కుట్రలు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే.. పెట్టుబడులు రావని నీచంగా వైసీపీ సైకోలు ఆలోచన చేస్తున్నారు. పేర్ని నాని రేషన్ బియ్యం బొక్కేసింది నిజం కాదా?, స్థలాలను కబ్జా చేసింది వాస్తవం కాదా?. నాడు నా భార్యను అరెస్ట్ చేయకుండా చంద్రబాబు ఆపారని చెప్పిన నువ్వే.. ఇప్పుడు జగన్ డైరెక్షన్లో నీచంగా మాట్లాడతావా?. దసరా ఉత్సవాల సమయంలో పులి వేషగాళ్ల తరహాలో ఇప్పుడు వ్యవహరిస్తున్నారు. జనాల వద్ద మామూళ్లు వసూళ్లు చేసి కోట్లాది రూపాయలు దోచుకున్న వ్యక్తులు మీరు' అని మండిపడ్డారు.

# మరో 20 ఏళ్లు చంద్రబాబు సీఎంగా ఉంటే స్వర్ణాంధ్ర సాధ్యం

- ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిచెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలోని వణుకువారిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్టపల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టీడీపీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ. 15వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ.4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకేఒక్క ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుందని తెలిపారు.

# రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరికి 1.50లక్షల చెక్కులు పంపిణీ



ధర్మవరం (చైతన్యరథం): పేదలు కష్టాల్లో ఉన్నారంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఇద్దరికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి గ్రామానికి చెందిన మన్నీల శంషాద్‌కి 1లక్ష 15వేల 957రూపాయలు, గరిమేకలపల్లి గ్రామానికి చెందిన ఓబయ్యకి 35వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వెంకటాపురంలోని తన నివాసంలో చెక్కులు అందజేయగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో కష్టం ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు.

## అప్పుడు గొప్పలు చాటుకోవాలని తాపత్రయం...

# ఇప్పుడు కోహ్లిపై నిందలా?

- కర్ణాటక ప్రభుత్వ తీరుపై బీజేపీ విమర్శ
- బెంగలూరు తొక్కిసలాటపై హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ నివేదిక
- కోహ్లి వీడియో కూడా కారణమని తెలపటంతో బీజేపీ ఆగ్రహం





బెంగళూరు: ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవాల సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటపై కర్ణాటక ప్రభుత్వం నివేదిక విడుదల చేసింది. 18ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఆర్సీబీ కప్పు గెలవటంతో గత జూన్ 4వ తేదీన బెంగళూరులో విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం నివేదిక తమారుచేసి రాష్ట్ర హైకోర్టుకు ఇచ్చింది. చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటకు ప్రధాన కారణం ఆర్సీబీనేనని స్పష్టంచేసింది. పోలీసుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా.. పోలీసులను సంప్రదించకుండా ఆర్సీబీ విక్టరీ పెరేడ్ చేయడానికి పూనుకుందని పేర్కొంది. పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ ప్రేక్షకులను ఆహ్వానించిందని పేర్కొంది. ఈ నివేదికలో విరాట్ కోహ్లి పేరు కూడా ప్రస్తావించింది. ఈ ఘటనకు సంబంధించి తమ నివేదికను రహస్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును అభ్యర్థించింది. అయితే, దాన్ని తిరస్కరించిన న్యాయస్థానం అలాంటి గోప్యతకు చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. నివేదిక ప్రకారం.. ఐపీఎల్లో 18 ఏళ్ల తర్వాత ఆర్సీబీ విజయం సాధించింది. దీంతో జూన్ 3న ఆర్సీబీ యాజమాన్యం పోలీసులను సంప్రదించి విజయోత్సవ పరేడ్ గురించి పేర్కొంది. వేడుకలకు సంబంధించివారు సమాచారం మాత్రమే ఇచ్చారు తప్ప అనుమతులు కోరుతూ ఎలాంటి అభ్యర్థనలు చేయలేదు. ఇలాంటి ఈవెంట్ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి.

అదే రోజు వేడుకల కోసం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్(కేఎస్సీఏ) చేసిన అభ్యర్ధనను కూడా తిరస్కరించాం. చివరివరకు ఆర్సీబీ విజయం సాధిస్తుందో, లేదో తెలియకపోవడంతోపాటు వేడుకలకు ఎంత మంది వచ్చే అవకాశాలు ఉన్నాయనే దానిపై కచ్చితమైన సమాచారం లేకపోవడంతో అనుమతులు ఇవ్వలేదు. విజయం అనంతరం పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టుపెట్టింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. పోలీసుల నుంచి అనుమతులు తీసుకోకుండానే విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు జరిగే విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా ప్రజలను ఆహ్వానిస్తూ ఆర్సీబీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. ఆ తర్వాత.. మరో పోస్టులో విరాట్ కోహ్లికి సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది.అందులో ఆయన ఈ విజయాన్ని బెంగళూరు ప్రజలు, ఆర్సీబీ అభిమానులతో జరుపుకోవాలని ఉందనిపేర్కొన్నారు. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3లక్షల మందికి పైగా హాజరయ్యారు.

తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఐపీఎస్ అధికారి వికాస్‌కుమార్‌ను సస్పెండ్ చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంది. అధికారులు ఆర్సీబీకి సేవకుల్లా వ్యవహరించారని హైకోర్టుకు తెలిపింది. ఈవెంట్‌కు అనుమతి ఉందా అని ప్రశ్నించకుండానే పోలీసులు భద్రతా ఏర్పాట్లుచేశారని వెల్లడించింది.

ఇలాఉంటే కర్ణాటక ప్రభుత్వ నివేదికలో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి పేరును ప్రస్తావించటంతో రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఆర్సీబీ విజయానికి ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవాలని చూసిందని, తొక్కిసలాటలో పలువురు మరణించటంతో ఇప్పుడు ఫ్రాంచైజీని, కోహ్లిని నిందిస్తోందని తప్పు బట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందని ఈ నివేదికపై బీజేపీ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆర్సీబీ యాజమాన్యం ఒక్కటే ప్రజలను ఆహ్వానించలేదు. కాంగ్రెస్ కూడా వారిని ఆహ్వానించింది. నివేదిక ప్రకారం ఆర్సీబీది మాత్రమే తప్పు అయితే.. ప్రభుత్వం పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేసినట్టు..? ఈవెంట్ నిర్వహిస్తామని ఆర్సీబీ నుంచి సమాచారం ఉంటే.. ప్రభుత్వం అనుమతి నిరాకరించి ఉండాలి. ఆ విజయానికి క్రెడిట్ తీసుకోవడం కోసమే.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజలను ఆహ్వానించారు.ఇప్పుడు గొప్ప ఆటగాడు కోహ్లి, ఆర్సీబీ మీద నిందలు వేయడం తప్పు" అని బీజేపీ నేత అరవింద్ బెల్లాడ్ విమర్శలు చేశారు.



## రాబర్ట్ వాద్రాపై

# ఈడీ ఛార్జిషీట్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై షికోపుర్ భూముల వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈకేసుకు సంబంధించి ఆయన్ను పలు మార్లు దర్యాప్తుసంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వాద్రా కంపెనీ 2008ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని షికోపూర్లో 3.5ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీనుంచి కొనుగోలుచేసింది. దీనివిలువ రూ.7.5కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈలావాదేవీలో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్లో వాద్రా పేరు ఎస్ఐఆర్ నమోదైంది. ఆయనతోపాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ, చీటింగ్, తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒకసందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడంవల్లే తనను లక్ష్యంగా చేసుకున్నార న్నారు. అదే తాను బీజేపీలో చేరి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

# 125 యూనిట్ల వరకు కరెంటు ఉచితం

## - బీహార్ ఎన్నికల ముందు నితీష్ మరో తాయిలం

పట్నా: బీహార్ లో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఓటర్లను ఆకట్టుకునేందుకు మరో జనాకర్షక పథకం ప్రకటించారు. ఓటర్లను ఆకట్టుకుని అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీఎం నీతీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు వరాల జల్లు కురిపిస్తోంది. ఇప్పటికే పింఛన్ మొత్తాన్ని మూడు రెట్లు పెంచుతామని, మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి నితీష్ తాజాగా 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులను చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్'వేదికగా పోస్ట్‌చేశారు. మేం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అందుబాటు ధరల్లోనే విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇప్పుడు మరో నిర్ణయం తీసుకున్నాం. గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈపథకం ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుంది. అంటే, జులై బిల్లులను కూడా



కట్టనక్కర్లేదు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది" అని సీఎం నీతీష్‌కుమార్ వెల్లడించారు.

రానున్న మూడేళ్లలో గృహ వినియోగదారులందరి మద్దతుతో ప్రతి ఇంటిపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చాలని నిర్ణయించాం. కుటీర్ జ్యోతి పథకం కింద.. అత్యంత పేద కుటుంబాలకు సోలార్ ప్లాంట్ల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. మిగతా వారికి అందుబాటు ధరల్లోనే వీటిని అందజేస్తాం.రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ముఖ్యమంత్రి రాసుకొచ్చారు.

కాగా.. మళ్లీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నీతీశ్ ఇటీవల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. బీహార్లో శాశ్వత నివాసితులుగా ఉన్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో భాగంగా ప్రతి విభాగంలోని అన్ని పోస్టులకు ఆ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని సీఎం చెప్పారు. ఇక, వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. బీహార్లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ మధ్య ఎన్నికలు జరిగే అవకాశముంది.

# కన్నడ నటి రన్యారావుకు ఏడాది జైలు



బెంగళూరు:అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు (కాఫీపోసా) ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు మరో ఇద్దరు నిందితులైన తరుణ్‌కొండారు రాజు, సాహిల్ జైన్‌కు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ ఈ ఏడాది మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులుస్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12కోట్ల విలువైన ఆస్తులను జప్తుచేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావుసహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్లు కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.

### ఐసీయూలో కాల్పులు..

# పేషెంట్ హత్య

### - బీహార్‌లో గ్యాంగ్‌వార్ కలకలం

పాట్నా: బీహార్‌లో గ్యాంగ్ వార్ కలకలం రేగింది. ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న వ్యక్తిని ప్రత్యర్థి గ్యాంగ్‌కు చెందిన కొందరు దారుణంగా హతమార్చారు. సినీ ఫక్కీలో తుపాకీలతో ఐసీయూలోకి వెళ్లి బాధితుడిపై కాల్పులు జరిగి అంతమొందించారు. పాట్నాలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన తాలూకు దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మృతుడు చందన్ మిశ్రా ఓ క్రిమినల్. బక్సర్‌జిల్లాకు చెందిన అతడు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇటీవల పెరోల్‌పై విడుదలైన అతడు పరాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఈ దారుణం జరిగింది. ప్రత్యర్థి గ్యాంగ్ అతడిపై ఈ దారుణానికి తెగబడింది. చందన్ షేరూ గ్యాంగ్ ఈ హత్యచేసి ఉంటుందని భావిస్తున్నాము. నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాము' అని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో టీటీపీ నియామకాలు

# భారత్‌కు పొంచివున్న ముప్పు



పాకిస్థాన్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది. ఈ విషయం భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశముంది. మరోవైపు ఢాకా పాలకులు మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఇటీవలి కాలంలో ఇద్దరు బంగ్లాదేశీలు పాక్‌మీదుగా అఫ్ఘానిస్థాన్‌కు చేరుకొన్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరిలో ఒకరు వజీరిస్థాన్‌లో పాక్‌సైన్యంతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మరోవైపు అదే సమయంలో మిలిటెంట్ నెట్వర్క్‌తో సంబంధాలున్న 36మంది బంగ్లాదేశీయులను మలేసియాలో అరెస్టు చేశారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత స్థానిక జిహాదీ గ్రూపులు బలపడుతున్న వేళ.. టీటీపీ ఇక్కడ చేరింది. జులైలో.. బంగ్లాదేశ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్.. షమిన్ మహఫుజ్, ఎండీ ఫైసల్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసింది. వీరికి టీటీపీతో సంబంధాలున్నాయని డెయిలీస్టార్ పత్రిక పేర్కొంది.

ఇప్పటి వరకు కనీసం 8మంది బంగ్లాదేశ్ వాసులు టీటీపీలో చురుగ్గా ఉన్నట్టు ఆ దేశ ఇంటెలిజెన్స్ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో కూడా బంగ్లాదేశ్ వాసులు విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకొన్నారు. 2016లో ఢాకాలో జరిగిన పేలుడులో 22మంది చనిపోయారు.

### అతడి చరిత్ర మొత్తం నేరమయం

జులై 14న బంగ్లా యాంటీ టెర్రర్ యూనిట్ షమాని మహఫుజ్ను నారాయణ్ గంజ్‌లో అరెస్టు చేసింది. అతడికి టీటీపీతో సంబంధాలున్నట్లు పేర్కొంది. గతంలో అతడు జమాత్ ఉల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌లో వ్యవస్థాపకుడు. ఆ తర్వాత జమాత్ ఉల్ అన్సారీ ఫిల్ హిందల్ షరాకియా అనే సంస్థను స్థాపించాడు. 2014లో ఉగ్ర నియామకాలు చేపట్టినందుకు, 2023లో పేలుడు పదార్థాలు ఉన్నందుకు అతడిని అరెస్టు చేశారు. అతడిని 2024అక్టోబర్‌లో బెయిల్‌పై విడుదల చేశారు. అతడికి కుకీ–చాన్ నేషనల్ ఫ్రంట్ నేత నాథన్ బోమ్‌తో సంబంధాలున్నాయి. దీనికి చిట్టగాంగ్ హిల్ ప్రాంతంలో ట్రైనింగ్ క్యాంపులున్నాయి. ఇక తాజాగా అరెస్టు అయిన ఎండీ ఫైసల్ అఫ్ఘానిస్థాన్‌కు వెళ్లి వచ్చాడు. ఇతడితోపాటు అహ్మద్ జుబైర్ అనే వ్యక్తి ఉన్నా.. అతడు పాక్ ఆర్మీ వజీరిస్థాన్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో చనిపోయాడు. వీరిని అఫ్ఘానిస్థాన్‌లోని ఏరోనాటికల్ ఇంజినీర్ ఇమ్రాన్ హైదర్ టీటీపీలో చేర్చుకొన్నాడు. బంగ్లాదేశ్‌నుంచి వచ్చేవారిని జిహాద్‌కు సిద్ధం చేయడంలో అతడిదే కీలక పాత్ర.

## సిరియాపై ఇజ్రాయెల్ దాడి

**రక్షణ శాఖ, అధ్యక్ష కార్యాలయాలే టార్గెట్**

సిరియాలో ప్రభుత్వ దళాలకు. డ్రూజ్ రెబల్ గ్రూపునకు మధ్య జరుగుతున్న ఘర్షణను ఆసరాగా చేసుకుని ఆ దేశ రాజధాని దమాస్కస్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. డ్రూజ్ గ్రూపునకు మద్దతు పేరుతో బుధవారం ఉదయం, సాయంత్రం వేళల్లో.. సిరియా రక్షణశాఖ కార్యాలయం ప్రధాన ద్వారంవద్ద, అధ్యక్ష కార్యాలయానికి సమీపంలో బాంబుల వర్షం కురిపించింది. సిరియా సైనిక దళాల కాన్వాయ్‌పైనా బాంబులేసింది. ఈ ఘటనల్లో ముగ్గురు మరణించగా 34మంది గాయపడ్డారు. మరోవైపు సిరియాలోని దక్షిణ ప్రాంత నగరం స్వెయిదాలో ప్రభుత్వ దళాలకు, డ్రూజ్ రెబల్ గ్రూపులకు మధ్య బుధవారం ఉదయం మళ్లీ ఘర్షణలు తలెత్తాయి. రెండువర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఘర్షణలు జరగడం గమనార్హం. స్వెయిదాలో స్థానిక సున్నీ బెదోయిన్ గిరిజన తెగలు, డ్రూజ్ వర్గాల మధ్య కిడ్నాపులు, దాడులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ బలగాలు.. డ్రూజ్ సభ్యులను భారీగా హతమార్చడంతోపాటు వారి ఇళ్లను తగలబెట్టాయి. అయితే డ్రూజ్‌కు మద్దతుగా ఇజ్రాయెల్ రంగంలోకి దిగడంతో రెండువర్గాలు సాయంత్రానికి దిగివచ్చాయి. మళ్లీ కాల్పుల విరమణను ప్రకటించాయి. ఇప్పటిదాకా ఘర్షణల్లో 250మంది వరకూ మృతి చెందినట్టు బ్రిటన్ కేంద్రంగా పనిచేసే మానవ హక్కుల పరిశీలక సంస్థ వెల్లడించింది. ఇందులో 138మంది సైనికులున్నారని తెలిపింది.



# పాక్ ఆర్మీకి ముచ్చెమటలు!

**వరుస దాడులతో చుక్కలు చూపిస్తున్న బీఎల్‌ఏ ◆ తాజా దాడిలో 27మంది సైనికులు హతం**



పాక్ సైన్యానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ చుక్కలు చూపిస్తోంది. గత 48 గంటల్లో 27మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్టు ఓ సోషల్ మీడియా పోస్టులో బీఎల్‌ఏ వెల్లడించింది. ఆ సంస్థకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న బస్సును లక్ష్యంగా చేసుకొని దాడికి పాల్పడింది. ఇందులో 27మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్ రేంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్ట బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికుల ను, బుధవారం గుజ్రోకర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్టు బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్టు వెల్లడించింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ని స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది.ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్టు వచ్చిన వార్తలనూ ఖండించింది. ఈ ఏడాది జనవరినుంచి బలోచ్ రెబల్స్ మొత్తం 286దాడులు చేశారు. ఈక్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మా హుతి దాడులున్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడు ల్లో 700మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్టు బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు ఈ ఏడాది మొత్తం 45వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.

# ఖగోళంలో కొత్త సౌర వ్యవస్థ

**గ్రహ బీజాలను కనుగొన్న శాస్త్రవేత్తలు**

అంతరిక్షంలో ఇప్పుడిప్పుడే పుట్టుకొచ్చిన ఒక పసి నక్షత్రం చుట్టూ ఉన్న వాయువుల నుంచి గ్రహాల్లాంటి రాతి శకలాలు ఏర్పడుతున్న దాఖలాలను ఖగోళ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఇది మన సౌర వ్యవస్థ ఆవిర్భావ రహస్యాన్ని ఛేదిస్తుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. కొత్త ప్రపంచాలు ఆవిర్భవించే క్షణాలు ఇలాగే ఉంటాయని శాస్త్రవేత్తలు బుధవారం వెల్లడించారు. ఇప్పుడిప్పుడే మొగ్గతొడిగిన పసి నక్షత్రం చుట్టూ ఉండే వేడి వాయువుల్ని, అందులో ఘనీభవిస్తున్న రాతి గ్రహాల బీజాలను తాము ప్రత్యక్షంగా చూశామని లెయిడెన్ అబ్జర్వేటరీకి చెందిన మెలిస్సా మెక్ క్లూర్ తెలిపారు. ఖగోళంలో గ్రహ ఆవిర్భావానికి సంబంధించి తొలి అడుగులు పడుతున్నాయని కచ్చితంగా చెప్పవచ్చని ఆమె అన్నారు. ఒక గ్రహ వ్యవస్థ ఆవిర్భావంలో అంతర్గతంగా సంభవిస్తున్న పరిణామాల దృశ్యాన్ని తొలిసారిగా చూశామని షికాగో విశ్వ విద్యాలయానికి చెందిన ఫ్రెడ్ సియెస్లా అన్నారు. "ఇన్నాళ్లుగా ఖగోళ శాస్త్రవేత్తలందరూ ఈ క్షణం కోసమే ఎదురుచూశారు. గ్రహ వ్యవస్థలు ఎలా ఏర్పడతాయన్నది శాస్త్రవేత్తలు ఊహిస్తూ వచ్చారే తప్ప ఎన్నడూ చూడలేదు, ఇప్పుడు ఆ అవకాశం దొరికింది" అని చెప్పారు. అమెరికా అంతరిక్ష పరిశోధక సంస్థ నాసా, చిలీ దేశానికి చెందిన యూరోపియన్ సదరన్ అబ్జర్వేటరీ (ఈఎస్)లు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నాయి. దాదాపు 1,370 కాంతి సంవత్సరాల దూరంలో లక్షనుంచి రెండు లక్షల సంవత్సరాల వయసున్న పసి నక్షత్రం "హెచ్‌ఏపీఎస్-315" చుట్టూ ఉన్న వేడి గాలుల వాతావరణంలో గ్రహ వ్యవస్థ ఆవిర్భావ పరిణామాలు సంభవిస్తున్నట్టు గుర్తించారు. నక్షత్రం చుట్టూ సిలికాన్ మోనాక్సైడ్ వాయువుతోపాటు, స్ఫటికాకృతి కలిగిన సిలికేట్ ఖనిజాలు ఘనీభవిస్తున్నట్టు మెక్ క్లూర్ బృందం గుర్తించింది. ఈఎస్‌ఐకి చెందిన అల్మా టెలిస్కోప్ నెట్వర్క్ ఈ దృశ్యాన్ని చిత్రీకరించింది. హెచ్ఓపీఎస్ 315చుట్టూ ఎన్ని గ్రహాలు ఏర్పడతాయని ఇప్పుడే చెప్పలేం. ఆ గ్రహ వ్యవస్థ పూర్తిగా ఏర్పడటానికి 10లక్షలు లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు పట్టనున్నాయని మెక్ క్లూర్ తెలిపారు.



## 60మంది దుర్మరణం

**ఇరాక్ షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం**

ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దుర్ఘటనలో 60మంది ప్రాణాలు కోల్పోయినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆల్కుట్ ప్రాంతంలో జరిగిన ప్రమాదం బారినపడి మృతిచెందిన వారిలో పిల్లలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నట్టు కథనాలు అందుతున్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్లో చాలాభాగం మటల్లో చిక్కుకున్నట్టు కనిపిస్తోంది. ఐదంతస్థుల మాల్‌లో చోటుచేసుకున్న ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆ భవనం, షాపింగ్‌మాల్ యజమానిపై పలు కేసులు ఫైల్ అయ్యాయి.

## అలస్కాలో భారీ భూకంపం

**- రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రత నమోదు**

**- సునామీ హెచ్చరికలు జారీ, విరమణ**



అమెరికాలోని అలస్కా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.3తీవ్రతగా దీన్ని గుర్తించారు. దీంతో యూఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు జారీచేసింది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడికాలేదు. ముందస్తు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37గంటలకు ఇది చోటు చేసుకుంది. 20కి.మీ దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. స్యాండ్ పాయింట్ సిటీకి 87కి.మీ దూరంలో దీని ఎపీ సెంటర్ ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. దక్షిణ అలస్కా,అలస్కా పెనిన్సులా ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గంట తర్వాత హెచ్చరికలను విరమించుకున్నారు. భూకంపాలు తరుచుగా వచ్చే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో అలస్కా ఉంది. 1964 ఈ ప్రాంతంలో 9.2తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో 250మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు భారత్‌లోని హరియాణాలోనూ స్వల్ప భూకంపం చోటుచేసుకుంది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 3.3గా ఉంది.

## ఆహారకేంద్రం వద్ద తొక్కిసలాట

**గాజాలో 19మంది మృతి**

గాజాలోని ఖాన్ యూనిస్‌లో బుధవారం గాజా మానవతా నిధి(జీహెచ్‌ఎఫ్) ఆహార పంపిణీ కేంద్రంవద్ద జరిగిన తొక్కిసలాటలో 19మంది మరణించారు. మరొకరు కత్తిపోట్లకు గురై చనిపోయారు.హమాస్ మిలిటెంట్ గ్రూపు భయాందోళనలను సృష్టించడంతోపాటు తప్పుడు సమాచారం ఇవ్వడంతో తొక్కిసలాట జరిగిందని ఇజ్రాయెల్ మద్దతున్న అమెరికాసంస్థ జీహెచ్‌ఎఫ్ ఆరోపించింది. ప్రత్యక్ష సాక్షులు,గాజా ఆరోగ్య సంస్థ ప్రతినిధులు మాత్రం.. జీహెచ్‌ఎఫ్ సిబ్బంది బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో భయాందోళనలు నెలకొని తొక్కిసలాట జరిగిందని తెలిపారు.తమ ఆహారపంపిణీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి మరణాలు సంభవించడాన్ని జీహెచ్‌ఎఫ్ ధ్రువీకరించడం ఇదే తొలిసారి. గతంలో అనేకసార్లు ఇలా జరిగి మరణాలు సంభవించినా ఎప్పుడూ ప్రకటించలేదు.గాజాలో బుధవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 39మంది మృతి చెందారు. గాజా సిటీలో 22మంది చనిపోయారు. వారిలో 11మంది చిన్నారులున్నారు. ఖాన్‌యూనిస్‌లో జరిగిన మరోదాడిలో 19 మంది మృతి చెందారు. 24 గంటల్లో తాము 120 లక్ష్యాలపై దాడులు చేశామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది.



# భారత మహిళల జట్టు శుభారంభం

## - తొలి వన్‌డేలో ఇంగ్లాండ్‌పై 4 వికెట్లతో విజయం

ఇంగ్లాండ్ పర్యటనలో భారత అమ్మాయిల జోరు కొనసాగుతోంది. ఇప్పటికే టీ20 సిరీస్‌ను గెలుచుకున్న టీమిండియా.. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. బుధవారం ఆసక్తికరంగా సాగిన తొలి మ్యాచ్‌లో హర్మన్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ జట్టును చిత్తు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ మొదట 6 వికెట్లకు 258 పరుగులు చేసింది. సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), అలైస్ రిచర్డ్స్ (53) రాణించడంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అనంతరం భారత్ 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అయిదో వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ (62 నాటౌట్, 64 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. జెమీమా ఔటైనా దీప్తి ఆఖరి వరకు నిలిచి జట్టును గెలిపించింది. ప్రతీక రావల్ (36), స్మృతి (28) రాణించారు.

అంతకుముందు ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-2 తేడాతో గెలిచింది. ఈ ఫార్మాట్‌లో ఇంగ్లాండ్‌పై సిరీస్ విజయం సాధించటం భారత్‌కు ఇదే తొలిసారి. ఆ ఆత్మవిశ్వాసంతో ఇప్పుడు వన్డే సిరీస్‌లో కూడా పై చేయి సాధించింది.

ఇటీవల, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ 3-0 తేడాతో ఘన విజయం సాధించింది. ఇది జట్టు మనోధైర్యాన్ని మరింత పెంచింది. ఈ సిరీస్‌లో, టీమ్ ఇండియాకు హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం వహిస్తుండగా, ఇంగ్లాండ్‌కు నాట్ స్కైవర్-బ్రంట్ నాయకత్వం వహిస్తున్నారు.

# ప్రస్తుత దుస్థితికి వెస్టిండీస్ క్రికెట్ బోర్డే కారణం: బ్రియాన్ లారా



వెస్టిండీస్ క్రికెట్ ప్రస్తుత పరిస్థితికి అ దేశ క్రికెట్ బోర్డే కారణమనినా దేశానికే చెందిన మాజీ దిగ్గజ ఆటగాడు బ్రియాన్ లారా అసంతృప్తి వ్యక్తంచేశాడు. వెస్టిండీస్ బోర్డు వైఖరి కారణంగానే నికోలస్ పూరన్ వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లు చాలా త్వరగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారన్నారు. లీగ్ క్రికెట్ లో పాల్గొని ఎక్కువ డబ్బులు సంపాదించుకోవాలనుకోవడమే దీనికి కారణమని లారా అన్నాడు. ఈ విషయంలో తప్పంతా వెస్టిండీస్ క్రికెట్ బోర్డుదే అన్నాడు. ప్రతిభ గల ఆటగాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, భారత్ క్రికెట్ బోర్డులను చూసైనా నేర్చుకోవాలని చురకలంటించాడు. తమ కెరీర్లో తమకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకునే ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. వారిలో నికోలస్ పూరన్ లాంటి మంచి ప్రతిభగల వాళ్లూ ఉన్నారు. పూరన్ కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతడు ఇలా ఎందుకు చేశాడో బహిరంగ రహస్యమే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అయిదు. ఆరు లీగ్‌లున్నాయి. ఇవి తమ ఆటగాళ్లకు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లిస్తున్నాయని ఒక పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బ్రియాన్ లారా అన్నాడు.

ఈ పరిణామాలన్నింటికీ వెస్టిండీస్ క్రికెట్ బోర్డే కారణం. ఆటగాళ్లు జాతీయ జట్టులో కొనసాగేందుకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డ్ ఏ చర్యలూ తీసుకోవడం లేదు. ఈ విషయంలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, భారత్ అనుసరిస్తున్న విధానాలు మెరుగ్గా ఉన్నాయి. అందుకే మా ఆటగాళ్లు ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాగే కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్)లాంటి ఆటగాళ్లు, దక్షిణాఫ్రికా ప్లేయర్లు కొందరు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారు. వారంతా తమ కుటుంబాల కోసమే ఇలా చేస్తున్నారని బ్రియాన్ లారా విశ్లేషించాడు.

నికోలస్ పూరన్ గత నెలలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడికి కేవలం 29 సంవత్సరాలే. ఈ నిర్ణయంతో అతడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. అతడు ఇటీవలే ఐపీఎల్లోనూ లక్నో సూపర్ జెయింట్స్ తరపున అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 2026లో టీ20 వరల్డ్ కప్ ఉన్న నేపథ్యంలో అతడి రిటైర్‌మెంట్ వల్ల వెస్టిండీస్ క్రికెట్‌కు నష్టమే అని చెప్పొచ్చు. పూరన్ ఇప్పటివరకు 106 టీ20లు, 61 వన్డేలు ఆడాడు. పొట్టి ఫార్మాట్లో 2,275 పరుగులు చేశాడు. వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి.



## జపాన్ ఓపెన్‌లో

# సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్ జోడీ.. సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి ఇంటిదారి పట్టారు. టోక్యోలో గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్ లో చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్ చేతిలో భారత మెన్స్ డబుల్స్ జోడీ ఓడిపోయింది. దీంతో వీరు జపాన్ సూపర్ 750 టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు. అయిదో సీడ్ చైనా జంట పై 44 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో భారత జోడీ 22-24, 14-21 తేడాతో ఓడిపోయింది.

ఈ ఫలితంతో, పారిస్ ఒలింపిక్స్ రజత పతకం విజేతలు వీ కెంగ్, వాంగ్ చాంగ్ భారత జట్టుపై తమ హెడ్-టు-హెడ్ రికార్డును 7-2కి పెంచుకున్నారు. నెమ్మదిగా ఆటను ప్రారంభించిన తర్వాత, సాత్విక్, చిరాగ్ మొదటి గేమ్లో 18-14తో ఆధిక్యం ప్రదర్శించారు. కానీ తర్వాత ఇదే ఊపును కొనసాగించలేకపోయారు. దీంతో వీరు వీ కెంగ్, వాంగ్ చాంగ్ జోడీపై వరుసగా నాలుగో ఓటమిని చవిచూశారు.

# విరాట్ మనసు మార్చుకుంటాడా?



కింగ్ మళ్లీ రావాలి.. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది.. ఇది మాజీలు, అభి మానులు అంటున్న మాట. కోహ్లి మనసు మార్చుకుని టెస్ట్ క్రికెట్‌కు తిరిగిరావాలని అందరూ కోరుకుంటు న్నారు. మరి కోహ్లి మనసులో ఏముందో? భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కొన్ని రోజుల క్రితం టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో అత్యంత కీలకమవుతా డని భావించిన తరుణంలో కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించ డంతో ఫ్యాన్స్,క్రికెట్ ప్రేమికులు తీవ్రనిరాశకు గురయ్యా రు. 36 ఏళ్ల వయసులోనూ అత్యంత ఫిట్‌గా ఉన్న కోహ్లి ఎందుకు రిటైర్ అయ్యాడంటే ఇప్పటికీ సరైన సమాధానం దొరక ట్లేదు. ఇదిలా ఉండగా.. కోహ్లి తిరిగి వస్తే బాగుం డు అనే మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి కోహ్లి వస్తాడా? తిరిగి టెస్టు క్రికెట్‌కు తనదైన పూర్వపు ఆకర్షణ తీసుకొస్తాడా అనేవిషయమైచర్చలు సాగుతున్నాయి.

ఇంగ్లాండ్‌లో యువ భారత్ ఘోరంగా ఓడితే కెప్టెన్, సెలక్టర్లు అడిగితే అభిమానుల మద్దతుతో కోహ్లి పునరాగ మనం చేస్తాడని అనుకుంటున్నానని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ అప్పట్లో పేర్కొన్నాడు. మన కుర్రాళ్లు బాగానే ఆడుతున్నప్పటికీ.. సీనియర్ల మార్గదర్శకత్వం అవసరం అని అనిపిస్తోంది. కీలక సమయంలో సీనియర్లు చెప్పే మాటలు కుర్రాళ్లకు ఊపునిస్తాయి. ఇప్పటి టీమ్ ఇండియాలో ఆ పరిస్థితి తిరిగి రావాలంటే కోహ్లి తిరిగి రావాలి అనే వాదన ఇటీవలి లార్డ్స్ టెస్ట్ ఓటమి తర్వాత మొదలైంది. ఇటు ఆట, అటు మాటలో కోహ్లి దూకుడు టీమ్ ఇండియాకు కలసి వచ్చే అంశమే. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, మరికొందరు భారత ఆటగాళ్లు లార్డ్స్‌టెస్ట్‌లో కొంచెం మాటల వాడి చూపించినా అది సరిపోదు అని.. ఆఖరి రోజు ఇంగ్లాండ్ ఆటగాళ్ల స్లెడ్జింగ్ చూస్తే అనిపించింది. ఇక ఆఖరి రోజు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడటంలో మన బ్యాటర్లు చిత్తయ్యారు. కోహ్లి లాంటి సీనియర్ ఉంటే ఆ ఫలితం మరోలా ఉండేదనే చర్చలూ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌కైనా కోహ్లి తిరిగి రావాలి. అతని పునరాగమనం టీమ్ ఇండియాకు ఎంతో ఉత్సాహం ఇస్తుంది.. అని మాజీ క్రికెటర్ మదన్ లాల్ లాంటి సీనియర్‌లు అంటున్నారు. ఇక కోహ్లి, రోహిత్ లేని లోటు ఇంగ్లాండ్ టూర్లో కనిపిస్తోందని, కానీ అది వారి వ్యక్తిగత నిర్ణయమని బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా వ్యాఖ్యానించారు.

ఇదే సమయంలో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ ప్రస్తావన కూడా వస్తోంది. 38ఏళ్ల వయసులో జకోవిచ్ తన ఆటను కొనసాగిస్తూ యువకులకు గట్టి పోటీ ఇస్తుంటే.. 36ఏళ్ల కోహ్లి ఫిట్‌గా ఉన్నా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం ఏమిటని ఒక చర్చ మొదల యింది. తన కంటే రెండేళ్ల పెద్దవాడైన జకోవిచ్ కోర్టు లో ఆడుతుంటే కోహ్లి గ్యాలరీకూర్చొని చూడటం అతని అభిమానులకు కూడా నచ్చలేదు. వాళ్ల ధర్మా గ్రహం మీమ్స్ రూపంలో సోషల్ మీడియాలో వెల్లువలా కనిపిస్తోంది. కోహ్లి మాటల్లోనే చెప్పాలంటే. క్రికెట్ కంటే టెన్నిస్‌లోనే ఒత్తిడి ఎక్కువ. మరి అంత ఒత్తిడి ఉన్న చోట జకోవిచ్ ఆడగా.. కోహ్లి ఎందుకు ఆడకూడదు అనే వాదనలూ వినిపించాయి. ఇలా ఏ కోణంలో చూసినా టీమ్ ఇండియాలోకి కోహ్లి రావాల్సిన అవ సరం, అనుకూల పరిస్థితులు బాగానే కనిపిస్తున్నాయి. ఎప్పుడో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ తన ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కోసం 44 ఏళ్ల వయసులోనూ ఆడుతున్నాడు. మరి 36 ఏళ్ల కోహ్లి టీమ్ ఇండియా కోసం టెస్టుల్లో అలా ముందుకొస్తే బాగుంటుంది. అయితే ఇక్కడ జరగాల్సిందల్లా కోహ్లి తన మనసు మార్చుకోవడమే. ఆ పని చేస్తాడా? ప్రిన్స్ (గిల్)తో కలసి కింగ్ జట్టును ముందుకు నడిపిస్తాడా అనేది చూడాలి.

# ఆద్యంతం నవ్వులే!



విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ ప్రధాన పాత్రల్లో పాండిరాజ్ తెరకెక్కించిన సినిమా 'సార్ మేడమ్'. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర బృందం ట్రైలర్‌ను గురువారం విడుదల చేసింది. నిత్య, సేతుపతి భార్యభర్తలుగా నటించారు. వాళ్లిద్దరి మధ్య ప్రేమ ఆప్యాయతలు, గొడవలు, ఒకరిపై ఒకరు డామినేషన్.. ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పంచేలా ఉంది.

# అదే నాకు ఛాలెంజ్



దాదాపు మూడేళ్ల అనంతరం తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది హీరోయిన్ నిధి ఆగర్వాల్. పవన్ కల్యాణ్ సరసన ఆమె నటించిన సినిమా 'హరి హర వీరమల్లు'. పీరియాడికల్ యాక్షన్ మూవీ ఈనెల 24న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు నిధి. "హరి హర వీరమల్లు' భారీ చిత్రం. ఇలాంటి సినిమాలో నటించే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది. నేనిందులో పంచమి అనే పలు పార్శ్వాలున్న శక్తిమంతమైన పాత్ర పోషించా. నాకు, పవన్ కల్యాణ్ మధ్య వచ్చే సన్నివేశాలు మీ అందరినీ అలరిస్తాయి". "భరతనాట్యం ప్రధానంగా సినిమాలో ఓ సన్నివేశం ఉంది. అది నాకు సవాలుగా అనిపించింది. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో.. కల్పిత పాత్రతో ఈ కథను రాశారు. పవన్ కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. 'ఇండియానా జోన్స్' సినిమాకి ఇండియన్ వెర్షన్ లాంటిది 'హరి హర వీరమల్లు" అన్నారు నిధి.

# చిన్నది కాదు, మంచి సినిమా!

సినిమా మొత్తం పరదాలోనే నటించానంటోంది అనుపమా పరమేశ్వరన్. ఆగస్టు 22న ఆడియన్స్ ముందుకొస్తున్న పరదా చితాన్ని ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించారు. తాజాగా సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా.. 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' పాటను విడుదల చేశారు. ఆ సందర్భంలో అనుపమ మాట్లాడుతూ.. ఉమెన్ లీడ్‌రోల్ సినిమాను థియేటర్లకు తేవాలంటే ఎంత కష్టమో ఈ సినిమాతోనే తెలిసిందన్నారు. అయితే ఇది చిన్న సినిమా కాదని, మంచి సినిమా అన్నారు. కష్టమైన కథే అయినా.. స్క్రిప్ట్ నచ్చడంతో ఇష్టంగా చేశానని, సమాజంలో మనకు ఎదురయ్యే సమస్యను ఇందులో దర్శకుడు చూపించారన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్‌వున్న 'పరదా'ను థియేటర్లలోనే చూడాలని అనుపమ కోరారు. దర్శకుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. "చిరంజీవి పుట్టినరోజుకు మించి సినిమాను విడుదల చేయడానికి మంచి తేదీ ఉండదు. అందుకే ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. నా మొదటి చిత్రం 'సినిమాబండి'కి ఇఫీలో అవార్డు వచ్చినప్పుడు, చిరంజీవి దీవెనలు తీసుకున్నాను. సురేశ్ బాబును కలిసి 'పరదా' కథ చెప్పినపుడు ఆయన కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ సినిమా నాకెంతో ప్రత్యేకం. సినిమా అంతా పరదాలోనే ఉండాలంటే ఏ నటీ అంగీకరించరు. ఇలాంటి ఛాలెంజింగ్ రోల్‌కు అనుపమ ఓకే చెప్పారు. మా టీమ్‌కు ఇది బాహుబలిలాంటి సినిమా" అన్నారు.



# మోనికాపై పూజ ఏమందంటే..?

రజనీకాంత్ –లోకేశ్ కనగరాజ్ కాంబో మూవీ 'కూలీ'. సినిమాలో స్పెషల్ సాంగ్‌గా పూజాహెగ్డే చేసిన మోనికా బెల్లూచి పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్సుకు సినీప్రియులు ఫిదా అయ్యారు. పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. "మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్ ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ" అని రాసుకొచ్చారు. మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేశారని, ఆరోజు తాను ఉపవాసం ఉండీ షూట్‌లో పాల్గొన్నట్టు పూజ చెప్పుకొచ్చారు.



### నోలన్ సినిమా
# వచ్చే ఏడాదట



'ఇంటర్ స్టెల్లర్, 'టెనెట్, 'ఒప్పెన్ హైమర్' వంటి చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులను అలరించిన హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్. ఆయన రూపొందిస్తున్న తాజా చిత్రం 'ది ఆడెస్సీ'. మాట్ డామన్, టామ్ హాలెండ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది జులై 17న సినిమా విడుదల కానున్నట్టు ఇప్పటికే టీమ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సినిమా టికెట్ సేల్స్ మొదలయ్యాయి. అమెరికాలోని ఐమ్యాక్స్ 70 ఎంఎం స్క్రీన్సుకు సంబంధించిన టికెట్లు నేటినుంచి అమ్మకానికి అందుబాటులోకి వచ్చాయి. సినిమా విడుదలకు సరిగ్గా ఏడాది ముందుగానే టికెట్ సేల్స్‌ను ప్రారంభించడంపై సినీప్రియులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. హోమర్ రూపొందించిన పురాతన గ్రీకు సాహిత్య ఇతిహాసాల్లో ఒక్కటైన 'ఆడెస్సీ'ని ఆధారంగా చేసుకొని నోలన్ ఈ చిత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. ట్రోజన్ యుద్ధం తర్వాత తన సతీమణి పెనెలోప్‌ను కలిసే క్రమంలో ఇథాకా గ్రీకురాజు ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి? చివరకు ఆమెను ఏవిధంగా కలిశాడు? అనే అంశాలతో ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. 2024లో కథ రాయడం మొదలు పెట్టిన నోలన్.. 2025 ఫిబ్రవరి నుంచి షూటింగ్ ఆరంభించారు. 250 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో సినిమా సిద్ధమవుతున్నట్టు సమాచారం. నోలన్ గతంలో ప్రముఖ భౌతికశాస్త్ర నిపుణుడు, అణుబాంబు సృష్టికర్తగా పేరుగాంచిన జె రాబర్ట్ ఒప్పెన్ హైమర్ జీవిత కథ ఆధారంగా 'ఒప్పెన్ హైమర్' సినిమాను చిత్రీకరించి ఘన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే.

# టొరెంటో ఫెస్ట్‌కు హోమ్ బౌండ్

బాలీవుడ్ అందాల తార జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్‌లతో నీరజ్ మైవాన్ తెరెకెక్కించిన 'హోమ్ బౌండ్' ఇప్పటికే కేన్స్‌లో ప్రశంసలం దుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరో మైలురాయిని చేరుకుంది. టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్–2025లో ప్రదర్శించేందుకు ఎంపికైంది. గాలా ప్రెజెంటేషనల్ విభాగంలో అధికారికంగా ఎంపికైనట్టు చిత్రబృందం పేర్కొంది. ఇది తమకెంతో గర్వకారణమని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను జాన్వీ షేర్ చేశారు. ఈ చిత్రం ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ నామినేషన్స్‌లోనూ చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. అలాగే, ఈ ఏడాది మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ చిత్రాన్ని ప్రదర్శించారు. ఆ వేదికపై మూవీకి అతిథులనుంచి మంచి స్పందన దక్కింది. సినిమా ప్రదర్శన పూర్తయిన వెంటనే వారంతా నిల్చొని 9 నిమిషాలపాటు చప్పట్లు కొడుతూ చిత్ర బృందాన్ని ప్రశంసించారు. నీరజ్ మైవాన్ తెరకెక్కించిన ఈ సినిమాలో జాన్వీ, ఇషాన్ ఖట్టర్లతోపాటు విశాల్ జెత్వా మరో కీలక పాత్రలో నటించారు. బాల్య స్నేహితులైన ఇద్దరు యువకులు పోలీసు ఉద్యోగం సాధించాలనుకుంటారు. లక్ష్యానికి దగ్గరగా వెళ్లే కొద్దీ తమ మధ్య ఎందుకు దూరం పెరిగిందనే అంశంతో ఈ సినిమా రూపొందింది. దీని విడుదల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



# సెప్టెంబరు 25కే ఓజి..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌నుంచి రాబోతున్న చిత్రాల్లో అత్యధిక అంచనాలున్న సినిమా "ఓజి". యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన భారీ ప్రాజెక్ట్ విడుదల తేదీ ఆల్రెడీ సెట్ చేసుకొని సిద్ధంగా ఉంది. అయితే ఈ రిలీజ్ డేట్‌పై వస్తున్న ఊహాగానాలపై నిర్మాత డీవీవీ దానయ్య క్లారిటీ ఇచ్చారు. ఓజి సినిమా చెప్పిన డేట్ సెప్టెంబర్ 25నే వస్తుందని కన్ఫర్మ్ చేశారు. అయితే ఇదే డేట్‌లో బాలయ్య భారీ చిత్రం అఖండ–2 ఉండేసరికి క్లాష్ ఉంటుందని, ఏదోక సినిమా తప్పుకోవాలని అనుకున్నారంతా. కానీ ఓజి వెనక్కి వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చేసారు నిర్మాత. సో అనుకున్న సమయానికే ఓజి బ్లాస్ట్ ఉంటుంది. ఇక ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.